


# నిజాయితీ - నిష్పాక్షికత వార్తలు దిన పత్రిక

చీఫ్ ఎడిటర్ : ఈశ్వరగారి రమణ

నిజాయితీ - నిష్పాక్షికత వార్తలు దిన పత్రిక



50 సంవత్సరాల అనుభవం కలిగిన జర్నలిస్టుల ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా దిగ్విజయంగా నిర్వహించబడుతున్నటువంటి వార్తలు దినపత్రికకు ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ లోని జిల్లాల వారీగా మండల వారీగా విలేకరులు కావలెను

040-2001 2222 +91-9000279919



www.vaarthalu.in

మంగళవారం, ఆగష్టు 19 2025, సంపుటి : 17 సంచిక : 278 - పేజీలు - 8



## మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు

రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి

బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సింఎం





**హైదరాబాద్,ఆగస్ట్18:** బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని మిగతా2లో...



## ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

• గగన్యాన్ తదితర అంశాలపై చర్చించామని మోడీ ట్వీట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భ ంగా శుభాంశు తన రోదసి ప్రయాణ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. యాత్ర విజయవ ంతంపై మోదీ ఆయన్ను అభినందిం చారు. శుభాంశు శుక్లాతో సంభాషణ గొప్పగా సాగింది. అంతరిక్షంలో ఆయన అనుభవాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతి, భారత్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్ సహా అనేక అంశాలపై చర్చించాం. రోదసిలో శుభాంశు సాధించిన ఘనత పట్ల యావత్ దేశం గర్విస్తోం దని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా మిగతా2లో...

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్


ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి

ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం


5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు

ఘటన దురదృష్టకమన్న కెటిఆర్, కవిత



**హైదరాబాద్,ఆగస్ట్18:** రామంతా పూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మర ణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగిం పు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు మిగతా2లో...



## జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ కాల్..

- తమకే సపోర్ట్ ఇవ్వాలని రిక్వెస్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక మిగతా2లో...

## ఓబుళాపురం మైనింగ్ కేసు

మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు




## ఇదో చెత్త సర్కార్

## ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం



**హైదరాబాద్,ఆగస్ట్18:** తెలంగాణ లో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడు తున్నాయి. ఈ వర్షాకా లం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' మిగతా2లో...

## ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** మహారాష్ట్ర గవర్న ర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఢిల్లీ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మిగతా2లో...



## భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

అవార్డు పొందిన సినీ ప్రముఖులకు సిఎం సన్మానం

**హైదరాబాద్,ఆగస్ట్18:** భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.. సినిమా రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతను మిగతా2లో...

## 2040 నాటికి చంద్రుడిపై అడుగు

జాబిల్లిపై త్రివర్ణ పతాకం ఎగరవేస్తాం

లోక్‌సభలో శుభాంశు శుక్లాపై మంత్రి వెల్లడి

బీహార్‌పై చర్చించాలంటూ విపక్షాల వాకౌట్



**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో 2040లో భారత వ్యోమగామి చంద్రుడిపై అడు గుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఈ మేరకు లోక్‌సభలో ప్రసంగించారు. శుభాంశు శుక్లా యాత్ర విజయవంతం కావడంతో పలు అంశాలను ఆయన ప్రస్తావి ంచారు. ఇందులో భాగంగా 2026లో మానవరహిత అంత రిక్ష యాత్ర చేపట్టడానికి భారత్ చర్యలు తీసుకుంటుందని.. 'వ్యోమ్మిత్ర' అనే రోబోతో మిగతా2లో...

## అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

గచ్చిబౌలి కార్యాలయానికి 18న సిఎం శంకుస్థాపన

అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యమన్న పొంగులేటి



**హైదరాబాద్,ఆగస్ట్18:** రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన మిగతా2లో...

## ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 25 నుంచి జులై 15 వరకు శుభాంశు శుక్లా తన బృందంతో కలిసి 'ఐఎస్ఎస్' యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. దీని కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా ఆయన అమెరికాలో ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. శుభాంశు అంతరిక్ష యాత్ర విజయవంతంపై లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చించారు.

## జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ కాల్..

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతివ్వాలని కోరారు.వచ్చే నెల 9వ తేదీన ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది.ఎన్డీయే కూటమి ఎస్‌వీ రాధాకృష్ణన్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి కూడా నేడో రేపో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఎన్డీయే భావిస్తోంది. ఈ క్రమంలోనే పోటీ లేకుండా చూసేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు విపక్ష నేతలకు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేసి మాట్లాడారు. వాళ్ల నుంచి సానుకూలంగా స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ కాల్ చేసి మద్దతు కోరారు. ఈ అంశంపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం చెబుతానని జగన్ బదులిచ్చినట్లు సమాచారం.

## ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సోమవారంనాడు కలుసుకున్నారు. ఎన్డీయే సమావేశాల్లో పాల్గొనేందుకు, పలువురు నేతలను కలుసుకునేందుకు రాధాకృష్ణన్ ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనకు నా అభినందనలు తెలియజేశాను. సుదీర్ఘ ప్రజా సేవ, అనుభవంతో ఆయన దేశ కీర్తిని పెంచారు.

## 2040 నాటికి చంద్రుడిపై అడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఆ యాత్రను చేపట్ట బోతున్నామని వెల్లడించారు. ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు- పేర్కొన్నారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుందన్నారు. 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ అంతరిక్ష సంస్కరణలను చేపట్టారన్నారు. లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ భారత వ్యోమగామి శుక్లా గురించి ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు బిహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ..నినాదాలు చేశారు. శుక్లాపై ప్రసంగం పూర్తికాక ముందే సభ నుంచి వాకౌట్ చేయడం గమనార్హం. ప్రతిపక్షాల తీరును ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. దేశం అభివృద్ధి చెందడం, ముందుకు వెళ్లడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తారని..ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా శుక్లా ఘనతను ప్రశంసించారు. ఆయన అంతరిక్ష యాత్ర దేశానికి గర్వ కారణమని కొనియాడారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో(ఐఎస్ఎస్) ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను నిర్వహించారన్నారు. సమావేశం మధ్యలో విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభల్లో ప్రతిపక్ష నేతలు అర్థవంతమైన ప్రశ్నలు అడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది కానీ ఇలా కాదని చురకలు అంటించారు. సభను మధ్యలో నిలిపివేసేలా నిరసనలు చేపట్టడం సరైన చర్య కాదన్నారు.

## ఓబుళాపురం మైనింగ్ కేసు

**● మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు**

**హైదరాబాద్,ఆగస్ట్18:** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీ-సులు జారీ చేసింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు- సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు- జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు- అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీ-వల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్ధనరెడ్డితో పాటు , ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది.

## ఇదో చెత్త సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తాంమని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యంమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్ధార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు- మరొకరు ఉన్నట్లు- గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘటనలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు- అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు- వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు- ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు- చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ-ఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు- ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

## అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

(మొదటి పేజీ తరువాయి)

సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చుని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం నాడు అధికారులతో మంత్రి గారు సమీక్షించారు. అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం నకు సంబంధించి కోహెడ్ లో, మహేశ్వరం, ఇబ్రహింపట్నం, శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్ లో, ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్ కు సంబంధించి కండ్లకోయలో ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్ లో బంజారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, గొల్కొండకు సంబంధించి బంజారాహిల్స్‌లో, ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మరో పదమూడు సబ్ రిజిస్టార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖను తమ ప్రభుత్వం ఒక ఆదాయ వనరుగా చూడడం లేదని, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా ప్రజల సమయాన్ని ఎంతో ఆదాచేశామని , మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా ఈ- ఆధార్ విధానాన్ని తీసుకురాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

## కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

### 2027 నాటికి సాకారమయ్యేలా కృషి

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఆగస్ట్18:** 2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ - లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - ఛాంపియన్స్కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ- శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్‌ఆర్డీ ఇన్సిట్యూట్ లో మూడ్రోజుల పాటు- నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్‌గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ÷-లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు.

నిజాయితీ - నిష్పాక్షికత
వార్తలు
దిన పత్రిక



## ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ ఇసి క్యాంపెయిన్ హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కరపత్రాల విడుదల



**తాడిపత్రి వార్తలు ప్రతినిధి 18 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, అనంతపురము జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ జిల్లా మాస్ ఎడ్యుకేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఇసి క్యాంపెయిన్ మరియు కరపత్రాలు తాడిపత్రి లో భాస్యం స్కూల్ లో స్టూడెంట్స్ హెచ్.ఐ. వి. ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి.ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి.ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ ఏక్ట్ 2017ఏ ఆర్ టి మందులు, ఏపి ఎస్ ఏ సి ఎస్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ కరస్పండెంట్ భాస్కర్ ఫోర్డ్ ప్రాజెక్టు మేనేజర్ జగన్నత రెడ్డి ఓ ఆర్ డబ్ల్యూ గీతా హాజర, సునీత టీచర్స్ పాల్గొన్నారు.

## అంగళ్ళు గ్రామ సచివాలయం కొత్త భవనం లోకి మార్చిన గ్రామ సర్పంచ్ సెక్రెటరీ






**మదనపల్లి వార్తలు ప్రతినిధి,18:**అంగల్లు గ్రామ సచివాలయం కొత్త భవనం లోకి మార్పు సందర్భముగా ప్రెసిడెంట్ విశ్వనాథ రెడ్డి సెక్రటరీ ఉదయకుమార్ మరియు సచివాలయం ఉద్యోగులు అందరూ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ స్థానిక నాయకులు ని ఆహ్వానించగా. ఈ సందర్భముగా కురబలకోట మండల జనసేన నేత శెట్టి రాజేష్ టీం జబీబుల్ల,కాకర్ల సుధీర్, పూల రామ చంద్ర, శెట్టి రంగనాథ్, గన్నె అంజి, బండి వినోద్, పత్తే హరిబాబు, శెట్టి చంద్రశేఖర్,రెడ్డి శేఖర్ కోసూరి, రుక్కు మంగద రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భముగా శెట్టి రాజేష్ మాట్లాడు తూ కొత్త సచివాలయం భవనం ఆర్భికె భవనం చాలా బాగుంది అని అదేవిధంగా గా సచివా లయం స్టాఫ్ కూడా ప్రజలకి అందుబాటులో ఉండి సమస్యలు క్లియర్ చేస్తున్నారు అని హర్షం వ్యక్తం చేశారు.

## సమగ్ర శిక్ష అసిస్టెంట్ సెక్టోరియల్ ఆఫీసర్స్ భర్తీ నియామకంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం



**అనంతపురం వార్తలు ప్రతినిధి 18:**రిజర్వేషన్ సాధికారిక పరిరక్షణ సమితి ఆర్ ఎస్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు జి వి ఉజ్వల్ మాట్లాడుతూ ఇటీవల అనంతపూర్ జిల్లాలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో సెక్టోరియల్ అసిస్టెంట్ సెక్టోరియల్ ఆఫీసర్స్ భర్తీకి ఇటీవల కలెక్టర్ కార్యాల యంలో ఇంటర్వ్యూలు జరిగినది ఇంటర్వ్యూలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది సెక్టోరియల్ అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్ట్ ల భర్తీలో ఎలాంటి రిజర్వే షన్స్ ఉండవు కావున ఈ నియామకంలో లో సామాజిక న్యాయం చేయవలెనని తెలియ జేస్తున్నాం గతంలో ఇదే పోస్టుల భర్తీలో ఎస్సీ ఎస్టీలకు తీవ్రమైన అన్యాయం జరిగింది గతం పునరావృతం కాకుండా ఇప్పుడు సామాజిక న్యాయం పాటించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అవకాశం కల్పిస్తారని అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కలెక్టర్ కు విన్నవిం చుకోవడం జరిగింది


## తుమ్మచెట్లపల్లి ఓం శక్తి గుడిలో కురబలకోట మండల జనసేన టీం పూజలు





**మదనపల్లి వార్తలు : ప్రతినిధి 18:**అంగల్లు గ్రామం లోని తుమ్మచెట్ల పల్లి ఓం శక్తి గుడిలో కురబలకోట మండలం జనసేన నేత శెట్టి రాజేశ్ మరియు టీం కలిసి.జనసేన పార్టీ అధ్యక్షుడు మరియు డిప్యూటీ సిఎం పవన్కళ్యాణ్ పేరు మీద అభిషేకం మరియు పూజ చేయించారు, ఈ కార్యక్రమం లో శెట్టి రాజేష్ తో పాటి జనసేన టీం.జబీబుల్ల,కాకర్ల సుధీర్, పూల రామచంద్ర, శెట్టి రంగనాథ్, గన్నె అంజి, బండి వినోద్, పత్తే హరిబాబు, శెట్టి చంద్రశేఖర్, రెడ్డి శేఖర్ కోసూరి, రుక్కు మంగద పాల్గొన్నారు చివరిగా మండల జనసేన నేత శెట్టి రాజేష్ మాట్లాడుతూ జనశెన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సిఎం పవన్కళ్యాణ్ ఆయురారోగ్యాలు తో ఉండాలని మరియు మా చిరకాల కోరిక ఆయన సిఎం కావాలని అభిషేకం పూజ చేయించినట్లు చెప్పుకొచ్చారు. అదేవిధంగా మేము కూడా ప్రజల కి అందుబాటులో ఉండి వాళ్ళ సమస్యలు తీరుస్తూ పల్లెబాట ప్రోగ్రాం చేస్తూ ఉన్నామని మేము ఇంకా పూర్తిగా ప్రజల్లో ఉంటూ వాళ్ళని చైతన్య పరిచే విధంగా కొత్త ప్రోగ్రాము్లు చేయాలని.ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.

## జీలుగుమిల్లి మండలంలోని సీనియర్ పాత్రికేయుడు క్రొవిడి ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు 20000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు



**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలూరు ప్రతినిధి18:** జీలుగుమిల్లి మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు క్రోవిడి ప్రసాద్ గారు అనారోగ్యంతో విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారు, వీడియో కాల్ ద్వారా ప్రసాద్ గారితో నేరుగా మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు బాధలో ఉన్న పాత్రికేయ కుటుంబానికి అండగా నిలుస్తూ, వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయంగా రూ.20,000లను అందజేశారు. అలాగే భవిష్యత్తులో కూడా అన్ని విధాల సహకారం అందిస్తామని, ధైర్యంగా ఉండాలని ప్రసాద్ గారికి ప్రోత్సాహం కల్పించారు.ఎమ్మెల్యే గారి ఈ స్పందన పాత్రికేయ వర్గాల నుండీ ప్రశంసలు అందుకుంది.

# మానవత్వమే ప్రపంచ శాంతికి పునాది !

**(19 ఆగష్టు "ప్రపంచ మానవత్వ దినం" సందర్భంగా)**

జీవకోటిలో మనిషి మాత్రమే ప్రత్యేక జీవి. మాట్లాడగలడు. జంతువులన్నీ నాలుగు లేదా అంత కన్న ఎక్కువ కాళ్లతో భూమికి సమాంతరంగా శరీరాన్ని కలిగి ఉంటాయి. మనిషి మాత్రం రెండే కాళ్లతో ధరిణిపై నిటారుగా నిలబడి ఆకాశాన్ని ముద్దాడే ప్రయత్నం చేస్తున్నాడు. విపరీతంగా ఆలోచించటంలో ఘనుడు. సహాయం చేయగల సమర్థుడు. పరహితం కోరగలడు. వర్తమానాన్ని మార్చగల ప్రబుద్ధుడు. భవిష్యత్తును తనకు అనుకూలంగా మర్చుకోగలడు. స్వార్థం పెరిగితే హింసకు కూడా వెనుకాడడు. మనిషి ప్రకృతి ప్రేమికుడు. ప్రాణికోటి మనుగడకు ప్రకృతి గొడుగు పడుతుంది. అలాంటి ప్రకృతిని సహితం స్వార్థ మానవుడు తనకు అనుకూలంగా మార్చుకుంటూ, పర్యావరణ విధ్వంసం చేయగలడు. పగలు ప్రతీకారాలు రగిలితే యుద్ధాలు చేయగలడు. మానవ జాతిని సంక్షోభంలోకి నెట్టగలడు. మన చుట్టు జరుగుతున్న మంచి చెడులకు మనమే బాధ్యులు అని మరిచిన అతి తెలివి నవ్య నరుడికే సొంతం. జీవితంలో ఎదురయ్యే జయాపజయాలకు సూత్రధారులు కూడా మానవులే.

**స్వచ్ఛందంగా ఆపన్నహస్తం ఇవ్వడం మానవత్వం:** మనిషిని మనిషి ఆదుకుంటే మానవత్వం. మానవత్వం విరబూయడమే దివ్యత్వం. మనిషిని మనిషి ద్వేషిస్తే, రక్తపాతం. మానవత్వం నశించిన నర రూపం రాక్షసత్వానికి ప్రతినిధి. మనిషిని మనిషి దోచుకుంటే అరాచకత్వం. నరున్ని నరుడు నరుక్కుంటే రాక్షసత్వం. నేటి ఆధునిక డిజిటల్-ఏఐ యుగంలో జరుగుతున్న అవాంఛనీయ యుద్ధాలు, సంక్షోభాలు, విపత్తులు, వాతావరణ ప్రతికూల మార్పులకు కారణం కూడా నవతరం నరుడే అనడంలో సందేహం లేదు. ప్రమాదం లేదా అపాయంలో ఉన్న మనిషిని ఆదుకునే చేతులు దైవ సమానం. ప్రమాదకర దుస్థితుల్లో ఉన్న మానవాళి ఆకలి తీర్చడం, ఆరోగ్య సౌకర్యాలు కల్పించడం, బాధల్లో మానవీయ చేయూతను ఇవ్వగల వీరులు కొందరే ఉంటారు. అలాంటి నిస్సహాయ మానవాళిని రక్షించడానికి, మరో జీవితం ఇవ్వడానికి నడుం బిగించే మానవతావాదులను శాంతి స్థాపకులు లేదా పీస్ కీపర్స్ అనే పేర్లతో ఐరాస పిలవడం జరుగుతోంది. తమ ప్రాణాలను సహితం లెక్కచేయకుండా సాయం అందించే మానవతా మూర్తులకు పాదాభివందనాలు సమర్పించినా తక్కువే. అలాంటి మానవీయ సేవకులు కొన్ని సందర్భాల్లో తమ ప్రాణాలను కూడా కోల్పోవడం విచారకరం.

**ప్రపంచ మానవతా దినం-2025 నినాదం:** 19 ఆగష్టు 2003 రోజున బాగ్దాద్? నగరంలోని ఒక హెూటల్‌లో జరిగిన బాంబు పేలుడులో 22 మంది మరణించడం, అందులో మానవీయ సేవకులు కూడా ఉండడం కడు విచారకరం. యుద్ధాలు, విపత్తులు, కరువు కాటకాలు, అశాంతియుత వాతావరణాలు, ఆకలి చావులు లాంటి సంక్షోభ సమయాల్లో ఇతరుల ప్రాణాలను కాపాడే విధుల్లో తమ ప్రాణాలను కోల్పోతున్న మానవతామూర్తుల అమరత్వాన్ని, త్యాగాలను, నిస్వార్థ సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏట 19 ఆగష్టు రోజున "ప్రపంచ మానవత్వ దినం" లేదా "వరల్డ్ హుమానిటేరియన్ డే"గా పాటించడం 2009 నుంచి కొనసాగుతున్నది. "వరల్డ్ హుమానిటేరియన్ డే-2025" సందర్భంగా "ప్రపంచ సంఘీభావాన్ని దృఢ పరచడం – స్థానిక పౌర సమాజాన్ని శక్తివంతం చేయడం" అనే ఇతివృత్తాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇలాంటి మానవతామూర్తుల సేవలను గుర్తించడం, వారిని సన్మానించుకోవడం, మనం కూడా మానవత్వాన్ని ప్రదర్శించడం, అలాంటి నిస్వార్థ సేవకులకు నిధులు సమకూర్చడం లాంటి కార్యక్రమాలు ఈ వేదికగా ప్రచారం చేయడం జరుగుతున్నది. ఐరాస స్వచ్ఛంద సేవా బృందాలు, రెడ్ క్రాస్, రోటరీ, లయన్స్ అంతర్జాతీయ సంస్థల ద్వారా సేవా మూర్తులు అభాగ్య జనులను కాపాడటంలో ముందుకు రావడం ముదావహం. నేడు జరుగుతున్న గాజా – ఇజ్రాయిల్ యుద్ధంలో 408 మంది మానవతా మూర్తులు ప్రాణాలను కోల్పోవడం సోచనీయం. ఐరాస నియమించిన ప్రతి 50 మంది స్వచ్ఛంద సేవకుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోతున్నట్లు గణాంకాలు నిర్ధారిస్తున్నాయి.

**మానవతా మూర్తులను కాపాడుకోవాలేమా ! :** 2019లో జరిగిన 277 ఘటనల్లో సిరియా, సూడాన్, కాంగో, ఆఫ్ఘానిస్థాన్, యెమెన్, మాలి లాంటి పేదరిక దేశాల్లో 483 మంది స్వచ్ఛంద సేవకులపై జరిగిన దాడుల్లో 125 మంది ప్రాణాలు కోల్పోగా, ఇతరులు గాయపడ్డారు. ఐరాస వివరాల ప్రకారం, 1,009 దాడుల్లో 199 మంది ఆరోగ్య కార్యకర్తలు మరణించగా, 628 మంది సేవకులు గాయపడడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా వివిధ సందర్భాల్లో 29 మిలియన్ల పిల్లలకు మీసిల్స్ టీకాలు, 6.9 మిలియన్ల శిశువులకు పోషకాహారం అందించడం, 32 మిలియన్ల ప్రజలకు సురక్షిత తాగు నీరు అందించడం, 93 మిలియన్ల మానసిక రుగ్మత కలిగిన పిల్లలకు చేయూత ఇవ్వడం, 42 మిలియన్ల సాదు జంతువులకు టీకాలు లేదా చికిత్సలు అందించడం జరిగింది. విశ్వవ్యాప్తంగా ప్రతి ఏట దాదాపు 211 మిలియన్ల ప్రజలు ప్రకృతి వైపరీత్యాలు, సంక్షోభాల సుడిగుండాల్లో చిక్కి ఆపన్నహస్తం కోసం ఐరాస మానవతా మూర్తుల వైపు జాలిగా చూడడం గమనార్హం. మానవత్వం ప్రకటించడానికి ముహూర్తాలు ఉండవు. మన ముందు జరిగే ప్రతి అన్యాయం, అవాంఛనీయ ఘటనను ప్రతిఘటించడానికి మనం కూడా స్వయం సేవకుల వలె మారాలి, మానవీయ చేతులను అవసరార్థులకు అందించాలి. ఆసుపత్రి వైద్యులు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, పోలీసు యంత్రాంగం, పారిశుద్ధ్య సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థల సేవకులు, మునిసిపల్ సిబ్బంది లాంటి మానవతా మూర్తులు నిత్యం ప్రజల శ్రేయస్సు కోరి అమూల్య సేవలను అందించి, మానవతా పుష్పాల సుగంధాలను వెదజల్లాలి. మనిషిని దేవుడిగా మార్చగల సామర్థ్యం నిస్వార్థ మానవీయ సేవలకు ఉన్నదని గమనించాలి. సానుభూతికి బదులుగా సహానుభూతిని ప్రదర్శించి మనిషిలోని దైవత్వాన్ని తట్టి లేపాలి. ప్రపంచ సమస్యలకు దివ్య ఔషధం మానవత్వమే అని రుజువు చేయాలి. చెట్టంత పెరిగి చెట్టు వలె పరహితం కోరి బతకడం అలవర్చుకోవాలి. లోకమంతా మానవతా మూర్తులతో నిండిపోయి, రాక్షసత్వాన్ని తుద ముట్టించాలి, మానవత్వ పరిమళాలను వెదజల్లాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# చరిత్రకు పక్కా సాక్ష్యాలు ఛాయాచిత్రాలు

**(19 ఆగష్టు "ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం" సందర్భంగా)**

ప్రకృతి రమణీయతను ఆవిష్కరించడానికి, ప్రకృతి వైపరీత్యాలను కళ్ల ముందుంచడానికి, అందాల విందులను చూపడానికి, ఎగిరే పక్షిని లేదా సముద్ర జలంలో చేపను లోకానికి పరిచయం చేయడానికి, యుద్ధ విధ్వంసాలను ప్రపంచ మానవాళి దరికి చేర్చడానికి కెమెరాతో ఒక ఫోటో సరిపోతుంది. కెమెరాతో చరిత్రను రాయవచ్చు, గతాన్ని స్పష్టం చేయవచ్చు, వర్తమానాన్ని రికార్డు చేయవచ్చు, భవిష్యత్తును పరిచయం చేయవచ్చు. కెమరాతో తీసే ఫోటో లేదా ఛాయాచిత్రం ద్వారా వర్తమాన భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదను అందించడం జరుగుతోంది. ఛాయా చిత్రానికి ఆధారం కెమెరా. కెమెరాను ప్రేమిస్తూ, అవగాహన కలిగి, సృజనాత్మకతను జోడించి ఫోటోలు తీసే నిపుణులను ఫోటోగ్రాఫర్స్ అని పిలుస్తాం. ఫోటోగ్రఫీ కళ ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 19 ఆగష్టు రోజున "ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం" లేదా "వరల్డ్ ఫోటోగ్రఫీ డే"ను పాటించడం 2010 నుంచి కొనసాగుతున్నది. ఫోచోగ్రాఫర్ల సేవలను గుర్తించడం, నైపుణ్యాలను ప్రోత్సహించడం, ఫోటోగ్రఫీ కళ పట్ల అవగాహన కల్పించడం, ప్రముఖ ఫోటోగ్రాఫర్లను సన్మానించుకోవడం లాంటి కార్యక్రమాలను నిర్లహించడానికి ఈ వేదికలు ఉపయోగపడతాయి.

**ప్రపంచ ఫోటోగ్రఫీ దినం - 2025 ఇతివృత్తం:** 1836లో జోసెఫ్ నిసిఫోర్ న్సి౯ అను శాస్త్రజ్ఞుడు ఫోటోగ్రఫీని కనుగొన్నాడు. 1837లో బ్లాక్ అండ్ వైట్ చిత్రాలు తీయడంతో మొదలు నేటి స్మార్ట్‌ఫోన్ డిజిటల్ కెమెరా కలర్‌ఫుల్ ఫోటోల వరకు ఫోటోగ్రఫీలో పలు రకాలైన పెనుమార్పులు వచ్చాయి.1837లో ఫ్రెంచ్ దేశస్థులు 'లూయిస్ దగ్యురే'తో పాటు 'జోసెఫ్ నిసిఫోర్ నిప్సీ' ఆవిష్కరించిన 'దగ్యురో టైప్' ఫోటోగ్రాఫ్ పేటెంట్‌ను ఫ్రెంచ్ ప్రభుత్వం అధికారికంగా 19 ఆగష్టు 1939 రోజున గుర్తించడంతో పాటు ఈ ప్రక్రియను ప్రపంచానికి ఉచితంగా అందించడం జరిగిన కారణంగా ప్రతి ఏట 19 ఆగష్టున ప్రపంచ ఫోటోగ్రఫీ దినం పాటించడం జరుగుతోంది. ప్రపంచ మానవాళికి అందిన ఒక అమూల్య కానుక ఫోటోగ్రఫీ మాత్రమే. 1839లో సెల్ఫీ ఫోటోగ్రఫీ, 1861లో కలర్ ఫోటోగ్రఫీ, 1957లో డిజిటల్ ఫోటోగ్రఫీ అందుబాటులోకి వచ్చాయి. కోడక్ ఇంజనీరు కృషితో డిజిటల్ ఫోటోగ్రఫీ అత్యంత ప్రజాదరణ పొందింది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినం – 2025 ఇతివృత్తంగా "నాకు ఇష్టమైన ఫోటో (మై ఫెవరేట్ ఫోటో)" అనబడే అంశాన్ని తీసుకోవడం జరిగింది.

**ఫోటోగ్రఫీ పలు రకాలు:** ఫోటోగ్రఫీలో పలు రకాలు ఉన్నాయి. ల్యాండ్ స్కేప్, పోట్రేట్, వైల్డ్ లైఫ్, ట్రావెల్, స్ట్రీట్, న్యూబార్న్, మ్యాకో ఫోటోగ్రఫీ లాంటి పలు రకాల ఫోటోగ్రఫీలు ఉన్నాయి. బ్లాక్ అండ్ వైట్ ఫోటోగ్రాఫర్‌గా ఆన్సల్ ఆడమ్స్, ఫోటో జర్నలిజం పితామహుడిగా హెన్రీ కార్టియర్ బ్రెస్సన్, తొలి మహిళా ఫోటోగ్రాఫర్‌గా దొరోతియా లాంజ్, ఫోటోగ్రఫీ కళ ప్రచారకర్తగా ఆల్‌ఫ్రెడ్ స్టిగ్‌లిడ్జ్ లాంటి ఎందరో మహానుభావులు ఫోటోగ్రఫీ కళను మెరుగులు దిద్దడంతో నేడు మన చేతుల్లో స్మార్ట్‌ఫోన్ కెమెరా నాట్యం ఆడుతోంది. ఫోటోగ్రఫీ ఒక ప్రత్యేక కళ. ఫోటోగ్రఫీని జీవనాధారంగా చేసుకొని లక్షలాది ఫోటోగ్రాఫర్లు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. గతాన్ని ఆల్బమ్‌లో బంధించేది ఫోటోగ్రఫీ మాత్రమే. ఛాయాచిత్రాలు కోట్ల మందిని ప్రభావితం చేస్తాయి, కోట్ల భావాలను వడ్డిస్తాయి. అక్షర రూపం ఇవ్వలేని భావాలను ఒక ఫోటో స్పష్టంగా వ్యక్తం చేయగలదు. పెళ్లి, శుభకార్యం, టూరిజమ్, ప్రయాణం, ప్రళయం, విపత్తు, ప్రకృతి సౌందర్యం లాంటివి కెమెరాకు చిక్కితే అవి ఇచ్చే కిక్కే వేరు. నేడు విశ్వవ్యాప్తంగా 400 బిలియన్ల వరకు ఫోటోలు తీయబడుతున్నాయి. చీకటి జీవితాల్లో వెలుగులు నింపేది ఫోటోగ్రఫీ అని తెలుసుకొని ఫోటోగ్రాఫర్లను గుర్తిస్తూ, ఆ కళాకారులను ప్రోత్సహిస్తూ, నిన్నటి చరిత్రను శాశ్వితంగా అపూర్వ నిధిగా దాచుకుందాం. కెమెరాకు కృతజ్ఞత తెలుపుదాం. కెమెరామెన్లను ఆలింగనం చేసుకుందాం, అద్భుత ఫోటోలను చూసి ఆనందంతో ముద్దాడుదాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# వివాదరహిత విశ్వాసపాత్రుడు - ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సి.పి. రాధాకృష్ణన్

68-ఏండ్ల మహారాష్ట్ర గవర్నర్ చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్‌ను ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్‌డిఏ నిర్ణయించిన విషయం మనకు తెలుసు. 20 అక్టోబర్ 1957 రోజున గౌడర్ కుటుంబంలో కె. జానకి-సి. కె. పొన్నుస్వామి దంపతులకు తిరుప్పూర్‌లో జన్మించిన చంద్రగిరి పొన్నుస్వామి రాధాకృష్ణన్ (సి పి రాధాకృష్ణన్) ఒక మంచి టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడిగానే కాకుండా కోయంబత్తూర్ చిదంబరం కళాశాలలో బిబిఏ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు.

**"తమిళనాడు మోదీ" రాధాకృష్ణన్ రాజకీయ ప్రస్థానం:** తన 17వ ఏటి నుంచే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) కార్యకర్తగా సేవలు అందించిన తర్వాత 1974 భారతీయ జన సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సేవలు అందించారు. బిజెపీ పార్టీలో చేరి క్రియాశీలత కార్యకర్తగా, మంచి నాయకుడిగా సేవలు అందించారు. 1998లో కోయంబత్తూర్ నుంచి ఎంపీగా, తిరిగి 1999లో ఎంపీగా గెలుపొందిన రాధాకృష్ణన్ 2004, 2014, 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తమిళనాడు బిజేపీ అధ్యక్షుడిగా 2004 – 07 మధ్య పని చేసి పార్టీ పునరుజ్జీవనానికి 93 రోజుల పాటు 19,000 కిమీ రథ యాత్రను చేపట్టి తీవ్రవాద నిర్మూలన, యూనిఫారం సివిల్ కోడ్ అవసరం, అంటరానితనాన్ని వ్యతిరేకించడం, మాదకద్రవ్యాల దుర్వినియోగం లాంటి అంశాలను ప్రచారం చేశారు. 2016-2020 మధ్య కేంద్ర ప్రభుత్వ "కాయిర్ బోర్డు ఆఫ్ ఇండియా"కు చైర్మన్‌గా సేవలు అందించారు. ఇటీవల వరకు బిజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా సేవలు అందించిన రాధాకృష్ణన్ 2023-24 మధ్య ఝూర?ండ్ గవర్నర్‌గా, 27 జూలై 2024 నుంచి నేటి వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా పని చేస్తూ తెలంగాణ, పాండుచ్చేరీ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. 17 ఆగష్టు 2025న ఎన్డీయే భారత ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించబడ్డారు. ఎన్డీయే మెజారిటీ ఉండడంతో ఆయన ఎన్నిక ఖాయమని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. "తమిళనాడు మోదీ" అనే ముద్దు పేరుతో పిలుచుకునే రాధాకృష్ణన్‌కు సౌమ్యుడిగా, చురుకైన భాజపా కార్యకర్తగా పేరుంది.1985లో ఆర్. సుమతితో వివాహమాడిన రాధాకృష్ణన్ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సేవా సంస్థలో చురుకైన సంఘ సేవకుడిగా రుజువు చేసుకున్న రాధాకృష్ణన్‌కు క్రికెట్, వాలిబాల్, పరుగు పందాల క్రీడలు అంటే మక్కువ ఎక్కువ. పలు దేశాలకు ప్రయాణం చేసిన రాధాకృష్ణన్ వ్యక్తిత్వం నిర్మలం, నిరాడంబరం, వివాద రహితం, విశ్వాసపాత్రం. కాంగ్రేస్ ఉమ్మడి అభ్యర్థి అంశం ఇంకా తేలలేదు. ఏకగ్రీవం అవుతుందో కాదో కొద్ది రోజుల్లో బయట పడుతుంది. భారత తొలి ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ నుంచి నిన్నటి 14వ ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కర్ సేవలు అందించారు. 09 సెప్టెంబర్ 2025 రోజున నిర్వహించే ఎన్నికలో భారత 15వ ఉప రాష్ట్రపతిగా ఎవరు గెలుస్తారో స్పష్టం అవుతుంది.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# మహిళల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు**
**సూపర్ సిక్స్ -సూపర్ హిట్**
**మాసూలు చంద్రమోహన్**
**రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి**

**గార్లదిన్నె వార్తలు ఆగస్టు 18..8..2025 :** రాష్ట్రంలోని మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని,తెలుగుదేశం పార్టీ అంటేనే మహిళా పక్షపాతి అని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారులి.. స్త్రీ శక్తి పథకం ద్వారా అది మరోసారి నిరూపితమైంది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ,ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేకంగా ధన్యవాదాలు అన్నారు,లి ఈ పథకం ప్రారంభించడం మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా మహిళలకు ఆ రోజు ఆస్తిలో సమాన హక్కు కల్పించింది ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీ .. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళా పక్షాన నిలబడుతున్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో కూడా మహిళలకు పెద్ద పీట వేశారు. ఇప్పటికే ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాము, తల్లికి వందనంతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ ఆర్థిక సాయం అందించాము. ఇప్పుడు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాము. ఈ పథకం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. కూలీ పనులకు వెళ్లే వారు, చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునే వారు బస్సుల్లో వెళ్లాలంటే గతంలో డబ్బు ఖర్చు చేసే వారు.. ఇప్పుడు అలాంటి అవసరం ఉండదు. మహిళలు ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ పథకాన్ని అంతా సద్విని యోగం చేసుకోవాలని కోరుకుంటున్నామని ,చేనేతల కు ఉపయో గపడే విధంగా ఉచిత విద్యుత్ ను అదేవిధం గా నాయి బ్రాహ్మ ణులకు 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా ఇవ్వడం జరుగుతు ందని అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఇప్పటికే 7000 రూపాయలు జమ చేయడం జరిగింది ఈ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం అని, ఇది మంచి ప్రభుత్వమని మాసూలు చంద్రమోహన్ అన్నారు



## రాఘవపురం సొసైటీ ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మాటూరి వెంకటరామయ్య

### ముఖ్యఅతిధిగా పాల్గొన్న శాసనసభ్యులు రోషన్ కుమార్






**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి18:** చింతలపూడి మండలం రాఘవాపురం సొసైటీచైర్మన్ గా మాటూరి వెంకటరామయ్య ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో ముఖ్య అతిధిగా శాసనసభ్యులు రోషన్ కుమార్ పాల్గొని చైర్మన్ తో అధికారికంగా సంతకం పెట్టించి తద్వారా సొసైటీ డైరెక్టర్స్ తో కూడా సంతకం పెట్టించి శుభాకాంక్షలు తెలియజేసారు, ఆ తరువాత ఏర్పాటు చేసిన సభ కార్యక్రమం లో పాల్గొని సొసైటీ ని భాద్యత గా ముందుకు నడిపించాలని, రైతులకు సకాలంలో రుణాలు ఇప్పించడం, ఎఫ్టీ లు ఎక్కువ మంది కట్టేల చూడాలి అలాగే సకాలంలో పంట పొలాలకు కావాల్సిన ఎరువులు అందించాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఎన్నిక కాబడిన PACS చైర్మన్ లు, రైతులు, కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.


## పుట్లూరు మండల కేంద్రంలో 96వ సోమవారం అన్నదాన కార్యక్రమం





**అనంతపురం వార్తలు ప్రతినిధి 18:** పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 96వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమం మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 96వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబులేసు, ఎం వి సుబ్బయ్య, మూలి హరినాథ్ రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమంలో భాగం కావడం చాలా సంతోషంగా ఉందని గుడి నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించిముందుకు రావాలని ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్



**ఆదోని వార్తలు ప్రతినిధి :** సోమవారం సబ్ కలెక్టర్ వారి కార్యాలయం సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులను స్వీకరి ంచిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డి.ఎల్.డి.వో బాలకృష్ణారెడ్డి, డిఎల్పిఓ తిమ్మక్క, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభ రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీవుల్లా, గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఆర్డీవో కార్యాలయపు పరిపాలన అధికారి రమాదేవి,ఉప తహశీల్దారు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీను బాధ్యతగా ముందు నడిపించాలి రైతులకు సకాలంలో రుణాలు అందించాలి

### ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్.




**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి18:** ఏలూరు జిల్లా, కామవర పుకోట మండలం, జీలకర్ర గూడెం, పిఎసిఎస్ చైర్మన్ గా రేగుంట. సురేష్ ప్రమాణ స్వీ కారం కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న, ఆప్కాబ్ చైర్మన్, డిసిసి బ్యాంక్, చైర్మన్, గన్ని. వీరాంజనేయులు, చింతలపూడి నియోజకవర్గ,ఎమ్మెల్యే,సొంగ. రోషన్ కుమా ర్ చైర్మన్తో అధికారికంగా సంతకం పెట్టించి తద్వారా సొసైటీ డైరెక్టర్స్ తో కూడా సంతకం పెట్టించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరంఏర్పాటు చేసిన సభ కార్యక్రమం లో పాల్గొని సొసైటీ ని భాద్యత గా ముందుకు నడిపించాలని, రైతులకు సకాలంలో రుణాలు ఇప్పించడం, ఎఫ్టీలులు ఎక్కువ మంది కట్టేల చూడాలి అలాగే సకాలంలో పంట పొలాలకు కావాల్సిన ఎరువులు అందించాలి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్యే, గంటా.మురళి రామకృష్ణ, మాజీ నియోజకవర్గ, కన్వీనర్, జగ్గవరపు. ముత్తారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్, కోనేరు. సుబ్బారావు, మాజీ జడ్పిటిసి, గంట.సుధీర్, మండల పార్టీ హరి, గ్రామ కమిటీ అధ్య క్షులు, బెతిన. వెంకట్రావు, గ్రామ సర్పంచ్, దాసు, అంజి మూర్తి,ఎన్నిక కాబడిన పి ఎస్ సి ఎస్ చైర్మన్లు, రైతులు,కూటమినాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏలూరులో ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ప్రారంభోత్సవం




**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి 18:** ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం వంగూరు గ్రామంలో ఈరోజు ఎల్.వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూ భూమి పూజ కార్యక్రమానికి దెందులూరు శాసన సభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ , ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తో కలిసి హాజరైన ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ శ్రీ రెడ్డి అప్పల నాయుడు .. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇన్స్టిట్యూషన్ పెద్దలు పాల్గొన్నారు.

## నీలాకాశం వైపు కలలు మనిషి యాత్రల అంతులేని వెలుగు



భూమి మీద తన పాదాలు ఉంచినా, మనిషి చూపు ఎప్పుడూ ఆకాశాన్నే వెతికింది, నక్షత్రాల కాంతిని తాకాలని కలలు కనింది, చంద్రుని చల్లని వెలుగులో తనను తాను మరిచిపోయింది, విశ్వం విస్తారాన్ని చూసి తన పరిమితిని అర్థం చేసుకుంది, ఆ పరిమితిని దాటాలని తపనపడింది. ఈ తపనలోంచే అంతరిక్ష పరిశోధనల పునాది పడ్డది, యంత్రాల శబ్దం వెనుక మానవ హృదయం కొట్టుకున్న ఆశ వుంది, ప్రతి రాకెట్ గర్జనలో మానవ ఆత్మవిశ్వాసం ప్రతిధ్వనిస్తోంది.ప్రతి సంవత్సరం జరిగే అంతరిక్ష వారోత్సవాలు ఈ కలల యాత్రను స్మరింపజేస్తాయి, అవి కేవలం శాస్త్రీయ ప్రదర్శనలు కాదు, అవి మానవ కల్పనకు ఆహ్వాన పత్రాలు, విద్యార్థుల కళ్లలో మెరుపులు నింపే దారులు, శాస్త్రజ్ఞుల మనసుల్లో కొత్త ప్రశ్నలు రేపే సందర్భాలు, సాధారణ మనిషికి అంతరిక్షం దూరమైనది కాదని చెప్పే వేదికలు, మానవ చరిత్రను ఒకే తంతిలో కట్టి విశ్వాన్నీ కలిపే క్షణాలు.భారత అంతరిక్ష యాత్రలు ఈ విశ్వగాథలో ప్రత్యేక పుటలు రాశాయి, ఒకప్పుడు చేతి వనరులతో ప్రయోగాలు చేసిన దేశం నేడు ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తోంది, చంద్రయాన్ భూమి కలలను చంద్రునిపై ముద్రిస్తే, మంగళయాన్ మానవ కల్పనను ఎర్రగ్రహానికి చేర్చింది, ఇవి కేవలం జెండా ఎగరడం కాదు, భూమి జీవనానికి ఉపకరించే మార్గాలు, వ్యవసాయానికి సహాయం చేసే ఉపగ్రహాలు, వాతావరణాన్ని ముందుగానే చెప్పే దిశానిర్దేశాలు, సమాజానికి భద్రత కలిగించే రక్షణ కవచాలు, ఇవే భారత అంతరిక్ష ప్రయోగాల గుండె చప్పుడు.భవిష్యత్తు వైపు చూపు తిప్పినప్పుడు మరింత విశాలమైన దారులు కనిపిస్తాయి, చంద్రునిపై ఇళ్లు కట్టుకోవడం, మంగళగ్రహంలో పంటలు పండించడం, విశ్వంలోని సౌరశక్తిని నేరుగా భూమికి తెచ్చుకోవడం %-% ఇవన్నీ నేడు ఊహలే అయినా రేపు వాస్తవాలవుతాయి, విశ్వం మానవుడి రెండవ గృహంగా మారే అవకాశం ఉంది, ఈ ప్రయాణం కేవలం సాంకేతిక విప్లవం కాదు, ఇది మానవ చరిత్రలో కొత్త సంస్కృతికి ఆరంభం కావచ్చు, భూమి మాత్రమే కాదు, విశ్వమంతా మానవ కీర్తిని ప్రతిధ్వనించే వేదిక కావచ్చు.అంతరిక్షం వైపు మనిషి అడుగులు కేవలం శాస్త్రం గూర్చిన శోధనలు కాదు, అవి మానవ మనసు లోతుల్లోనుంచి వచ్చే కలల ప్రతిబింబాలు, ఆ కలలే తరతరాలకి స్ఫూర్తి, ఆ ఆరాటమే మన భవిష్యత్తు, ఆకాశాన్ని తాకాలనే ఈ కాంక్ష ఎప్పటికీ ఆగదు, ఎందుకంటే విశ్వం ఎంత విస్తారమో అంతే విస్తారంగా మన ఆశలూ విస్తరించాయి, నక్షత్రాల మధ్య మనకో స్థానం కలుగుతుందని నమ్మకం మరింత బలపడింది, రేపటి మానవజాతికి దారిని చూపే కాంతి అంతరిక్షమే అని ఈ యాత్ర స్పష్టం చేస్తోంది.

డా. చిటికెన కిరణ్ కుమార్
ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు

## మనసు మౌన స్వప్నాలు భవిష్యపు వెలుగుల దారిన చూపు

సాహిత్యం అనేది మనిషి మనసు, సమాజం, కాలయ మూడింటినీ ఒకే సారి ప్రతిబింబించే శక్తి. అది వర్తమానాన్ని అద్దంలా చూపిస్తుంది, భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుంది. మన చుట్టూ ఉన్న జీవనసత్యాలను సేకరించి పదాల రూపంలో నిలిపేస్తుంది. అలాగే రేపటి తరాలు అనుసరించాల్సిన విలువలను ముందుగానే ఆవిష్కరిస్తుంది. అందుకే సాహిత్యం కేవలం వినోదం కాదు, అది మానవ జీవితానికి శాశ్వత మార్గదర్శి. నేటి సమాజంలో సాహిత్యం ఒక కదలిక. మనిషి ఆలోచనల ప్రవాహం ఎప్పుడూ ఒకేలా ఉండదు. కాలం మారితే మనసు మారుతుంది. మనసు మారితే మాట మారుతుంది. మాటలోంచి మెల్లగా కవిత్వం పుడుతుంది. ఇదే కవిత్వం యుగాలనుంచి కొత్తదనంతో తనను తాను తీర్చిదిద్దుకుంటూ వచ్చింది. నేటి సాహిత్యం వర్తమానాన్ని అద్దంలా ప్రతిబింబిస్తోంది. పూర్వం కవిత్వం శాశ్వతతను, పౌరాణికతను, వంశపారంపర్యాన్ని చాటే అద్భుతమైన రూపంలో ఉండేది. ఇప్పుడు మాత్రం అది జీవితం వైపు వంగింది. ఇంటి ముంగిట ఉన్న కష్టాన్ని, వీధిలో కనిపించే ఆవేదనను, నగరంలో కనిపించే అన్యాయాన్ని, గ్రామంలో వినిపించే పేదరికపు రోదనను కవిత్వం సున్నితంగా పట్టుకుంటోంది.మనకున్న వర్తమానం సాహిత్యానికి ఒక మౌలిక విత్తనంలాంటిది. ఈ వర్తమానమే కవి కలానికి మట్టి, నీరు, గాలి అందిస్తోంది. కవి తన మనస్సులో విత్తనాన్ని నాటితే, అది నేటి కాలాన్నే తాకేలా పూసి పండుతోంది. కవిత్వం కేవలం ఊహల్లో తిరిగేది కాదు. అది మనిషి ఉనికిని, మనిషి కష్టాన్ని, మనిషి హర్షాన్ని ప్రతిబింబించే ఒక అద్దం. నేటి కాలంలో ఆ అద్దం మరింత పారదర్శకంగా మారింది.ఆధునిక పోకడలు కూడా కవిత్వానికి ఒక వేరే శక్తిని అందిస్తున్నాయి. పూర్వం వాక్యరచన, ఛందస్సు, లయ అన్నీ ఒక నియమంలో ఉండేవి. ఇప్పుడు స్వేచ్ఛకు విలువ పెరిగింది. పదాలకు కొత్త రూపం వస్తోంది. ఒక కవి తన హృదయాన్ని ముక్కలుగా కోసి, వాటిని పదాల్లో వుంచి పాఠకుడి ముందుంచుతున్నాడు. అలా చేసినప్పుడు ఆ పదాలు సాధారణమైనవే అయినా, వాటిలో కదిలే భావం అసాధారణమైపోతుంది.నేటి కవిత్వం కేవలం గ్రంథాలయంలో దాగిపోవడం లేదు. అది వీధిలో వినిపిస్తోంది. అది సోషల్ మాధ్యమాల్లో పరిగెడుతోంది. అ కన్నీటిలోనూ, ఒక కూలీ చెమటలోనూ, ఒక రైతు ఊపిరిలోనూ ప్రవహిస్తోంది. ఈ సమస్తం నేటి ఆధునిక పోకడల ఫలితం. కవి తనకోసమే రాయడం కాదు. తన చుట్టూ ఉన్న జీవితం కోసం రాయడం. అదే ఈ పోకడల్లో కవిత్వానికి జరిగిన గొప్ప మేలు. భారతదేశాన్ని విదేశాలతో పోలిస్తే కవిత్వంలో ఒక గాఢమైన తేడా కనబడుతుంది. భారతీయ కవిత్వం మట్టివాసనతో నిండినది. ఇక్కడ పద్యం పుడితే అది మాతృభాషలో పుడుతుంది. అది భాషను ముద్దాడుతుంది. అది మనసులోని భావనను మట్టిలో కలిపినట్టుగా మృదువుగా వ్యక్తం చేస్తుంది. మన కవులు సమాజంలోని న్యాయం, అన్యాయం, దుర్బలతలు, కష్టాలను పదాల రూపంలో విప్పి చెబుతారు.కానీ విదేశీ కవిత్వం విభిన్నంగా ఉంటుంది. అక్కడ వ్యక్తి ప్రధానంగా నిలుస్తాడు. అతని అంతర్గత యాత్ర, అతని వ్యక్తిగత సంఘర్షణలు, అతని తత్వ విచారణలు ఎక్కువగా కనిపిస్తాయి. అక్కడ సాంకేతికత, శాస్త్రీయ ఆవిష్కరణలు కూడా కవిత్వంలో రంగులు అద్దుతాయి. అక్కడి కవులు మనిషి ఒంటరితనాన్ని, యాంత్రిక జీవితాన్ని, భవిష్యపు అనిశ్చితిని లోతుగా అన్వేషిస్తారు. మన దేశంలో కవిత్వం సమూహాన్ని ముట్టుకుంటుంది. అది అందరి గొంతుకలతో మోగిపోతుంది. కానీ విదేశాల్లో కవిత్వం వ్యక్తిని



కేంద్రీకరిస్తుంది. ఒకరి మనసులోని చిన్న చిన్న విరుగుడ్లను విప్పి చూపుతుంది. రెండు విధానాలకీ వేరువేరు అందాలు ఉన్నాయి. ఈ రెండు కవిత్వ ధోరణులు ఒకదానితో ఒకటి పోల్చుకుంటే, మనకిది స్పష్టమవుతుందిసాహిత్యం ఎక్కడైనా కాలాన్ని పట్టుకోవడమే. మన దేశంలో అది సమూహజీవితాన్ని పట్టుకుంటుంది. విదేశాలలో అది వ్యక్తి మనోవ్యాకుల్యాన్ని పట్టుకుంటుంది. రెండు చోట్లా కవిత్వం ఒకే పని చేస్తుందిమనిషి ఉనికిని రక్షించడం. నేటి వర్తమానం కవికి ఒక ఆత్మీయ సహచరుడిలా మారింది. అతని కలానికి బలం ఇచ్చే శక్తి ఈ వర్తమానం. ఆధునిక పోకడలు కవిత్వానికి నూతన రసాన్ని అందించాయి. దేశ విదేశాల తేడాలు ఉన్నప్పటికీ, కవిత్వం అనేది మానవ హృదయానికి శాశ్వతమైన శ్వాస. అది నేటినీ రేపునీ కలుపుతూ ఒక కొత్త యుగాన్ని సృష్టిస్తోంది. సాహిత్యం ఎప్పుడూ వర్తమానాన్ని ప్రతిబింబించే అద్దం మాత్రమే కాదు, భవిష్యత్తును నిర్మించే దారిపథం కూడా. మనిషి కలలు, ఆందోళనలు, భయాలు, ఆశలు అన్నీ సాహిత్యంలోనే ముందుగానే రూపుదిద్దుకుంటాయి. భవిష్యత్తు ఎలా ఉండాలో ఊహించడంలో, దానికి ఒక ఆకృతి చూపడంలో సాహిత్యం అపారమైన పాత్ర పోషిస్తుంది. ఈ శక్తిని గమనిస్తే సాహిత్యం కేవలం భావోద్వేగాల వనరే కాకుండా, మానవజాతి యొక్క ప్రగతి దిశను సూచించే దిక్సూచి అని స్పష్టమవుతుంది. భవిష్యత్తులో సమాజం ఎదుర్కోబోయే సమస్యలను ముందుగానే గ్రహించి సాహిత్యం వాటిని మన కళ్లముందు ఉంచుతుంది. పర్యావరణ నాశనం, యుద్ధ విపత్తులు, శాస్త్ర సాంకేతికత పెరుగుదల వల్ల కలిగే నైతిక సంక్షోభాలుఇవన్నీ కవిత్వం, కథలు, నవలల రూపంలో మనకు ముందుగానే హెచ్చరికలుగా వస్తాయి. ఒక చిన్న కథలో లేదా ఒక కవితలో నిక్షిప్తమైన ఆలోచన తరతరాలకు జాగ్రత్తగా జీవించమని గుర్తు చేస్తుంది. సాహిత్యం భవిష్యత్తుపై చూపే ప్రభావం ప్రధానంగా రెండు కోణాల్లో కనిపిస్తుంది. ఒకవైపు అది మనిషికి విలువలను అందిస్తుంది. సత్యం, కరుణ, సమానత్వం, శాంతి వంటి మూల్యాలు సాహిత్యంలో పదేపదే ప్రతిధ్వనిస్తాయి. ఇవే రేపటి సమాజానికి పునాది అవుతాయి. మరోవైపు సాహిత్యం ఒక విప్లవాత్మక దిశను చూపుతుంది. పాత ఆలోచనలను ప్రశ్నిస్తుంది. కొత్త ఆవిష్కరణలకు ప్రేరేపిస్తుంది. ఒక ఆలోచనలో విప్లవం సృష్టించడం భవిష్యత్తులో నిజజీవిత మార్పులకూ దారితీస్తుంది. రేపటి యువతపై సాహిత్యం చూపే ప్రభావం మరీ గొప్పది. కొత్త తరాలు పుస్తకాలు చదువుతూ పెరగకపోయినా, పదాల రూపంలో వచ్చిన భావనలతో మెల్లగా మలచబడతాయి. ఒక మంచి కథ వారిలో సహానుభూతిని పెంచుతుంది. ఒక ప్రేరణాత్మక కవిత వారి లోపల నిద్రిస్తున్న ధైర్యాన్ని మేల్కొలుపుతుంది. ఒక గంభీరమైన వ్యాసం వారిని భవిష్యత్తు పట్ల బాధ్యతగలవారిగా మార్చుతుంది. సాహిత్యం భవిష్యత్తు సమాజానికి దిశానిర్దేశం చేసే వేదిక మాత్రమే కాదు, ఒక సంస్కృతి నిల్వగూడు కూడా. నేటి తరం రాసిన పదాలు రేపటి చరిత్రగా నిలుస్తాయి. అవి రేపటి తరం మనుగడకు స్ఫూర్తి కలిగిస్తాయి. రేపటి మనిషి తన గతాన్ని సాహిత్య ద్వారానే తెలుసుకుంటాడు. కాబట్టి భవిష్యత్తులో సాహిత్యం కేవలం కళాత్మకతను కాదు, ఒక చరిత్ర పాఠ్యపుస్తకాన్ని కూడా అందిస్తుంది. ఇక మరొక ముఖ్యమైన కోణం సాంకేతిక పరిణామం. భవిష్యత్తులో సాహిత్యం పుస్తకాలకే పరిమితం కాకుండా, కొత్త రూపాల్లో, అనుభూతుల రూపంలో, మానవ%-%యంత్ర సంభాషణల్లో ఒక సజీవ అనుభవంగా వెలుగులోకి రానుంది. కవితను చదవడం మాత్రమే కాదు, దానిని మనసారా అనుభవించడం కూడా సాధ్యమవుతుంది. ఈ పరిణామం సాహిత్యం ప్రభావాన్ని మరింత విస్తృతంగా చేస్తుంది. ఒకరకంగా చెప్పాలంటేసాహిత్యం భవిష్యత్తు కోసం ఒక వెలుగుదారి. అది మనకు ఎలాంటి సమాజం కావాలో ముందే చెబుతుంది. అది మానవతను కాపాడే వంతెన. అది మనిషి భవిష్యత్తు పయనానికి మార్గదర్శి. మనిషి తనను తాను మరవకుండా, కొత్త ప్రపంచాన్ని సృష్టించుకునేందుకు సాహిత్యం ఒక స్థిరమైన ఆధారం. సాహిత్యం అనేది కాలానికి అతీతమైన శక్తి. అది నేటి వర్తమానాన్ని అద్దంలా ప్రతిబింబించగలదు, రేపటి భవిష్యత్తును దారిచూపగలదు. గతంలో పుట్టిన ప్రతి కవిత, ప్రతి కథ నేటికీ పాఠాన్ని అందిస్తుంది. నేటి సాహిత్యం మన చుట్టూ ఉన్న సమాజాన్ని పట్టుకుని నిలబెడుతుంది. అది పేదరికం, శ్రమ, అన్యాయం, ఆనందం, ఆశలతో కూడిన జీవితాన్ని పదాల్లో నిలిపేస్తుంది. ఈ వర్తమానం సాహిత్యానికి మూలం, దానికి ప్రేరణ. అలాగే సాహిత్యం భవిష్యత్తు దిశను కూడా చూపుతుంది. కొత్త ఆలోచనలను, కొత్త విలువలను, కొత్త అవకాశాలను పరిచయం చేస్తుంది. మనిషి ఏమి కోల్పోతున్నాడో, ఏమి సంపాదించుకోవాలో ముందుగానే సూచిస్తుంది. రేపటి సమాజం ఎలా ఉండాలో ఒక కల్పనను, ఒక గమ్యాన్ని సాహిత్యం అందిస్తుంది. వర్తమానం సాహిత్యానికి శక్తిని ఇస్తుంది. భవిష్యత్తు దానికి దిశను ఇస్తుంది. ఈ రెండూ కలిసినప్పుడే సాహిత్యం సంపూర్ణమవుతుంది. ఒకవైపు అది మన జీవితాన్నే ప్రతిబింబిస్తుంది. మరోవైపు మనకోసం కొత్త పథాన్ని సృష్టిస్తుంది. అందుకే సాహిత్యం మనిషి ఉనికికి అంతర్భాగం. అది మనసుకు దిక్సూచి, సమాజానికి మార్గదర్శి, భవిష్యత్తుకు వెలుగు దీపం. వర్తమానం, భవిష్యత్తు రెండూ సాహిత్యంలో కలిసిపోతే మనిషి జీవితం మరింత సార్థకమవుతుంది. సాహిత్యం అనేది శాశ్వతం, అది ఎప్పటికీ మనిషి హృదయంలో జ్వలించే జ్యోతి.

డా. చిటికెన కిరణ్ కుమార్
ప్రముఖ సాహితీ వేత్త,విమర్శకులు ఐబిఆర్ఎస్ సభ్యులు

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సింగనమల మండల తాసిల్దార్ శేష రెడ్డి కి వినతిపత్రం

**శింగనమల వార్తలు ప్రతినిధి 18..8..2025:** సింగనమల తాసిల్దార్ కు సిపిఎం పార్టీ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వినతి పత్రం సమర్పిస్తూసిపిఎం పార్టీ మండల కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 78సంవత్సరాలుగా కా వస్తున్న. నిదున వాడ గ్రామంలో ఎస్సీ దళిత కాలనీకు స్మశాన స్థలం లేక అనేకమైన ఇబ్బందులు పడుతూ. గురవుతున్నారు. ఈరోజు నిదనవాడ గ్రామంలో ఒక మహిళ చనిపోతే%=% బాలమ్మ అనే మహిళను పూడ్చేకి స్థలం లేక అనేక ఇబ్బందులు పడి పూడ్చేకి స్థలం లేక పెన్నా నదిలో పారే నీటిలో విడిచిపెట్టడం జరిగింది. గ్రామంలో ఒక సెంటు భూమి కూడా స్మశాన స్థలం లేదు.నిదనవాడ గ్రామస్తులు ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మా తలరాతలు మారలేదని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ వెంటనే స్పందించి నిదున వాడా ఎస్సీ దళితులకు స్మశాన స్థలం వెంటనే కేటాయించి ఇవ్వాలని కోరుతూ. హెచ్ ఎల్ సి చీరాయికట్టు సలకం చెరువు వరకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరుతూ. మండలంలోని అన్ని బ్యాంకులు అన్నదాత సుఖీభవ తల్లివందనం డబ్బులు ప్రభుత్వం వేసిన సంక్షేమ పథకాల డబ్బులు అప్పులకు జమ చేసుకోకుండా అందరికీ అందించే విధంగా చూడాలని. సదరం క్యాంపులో. సదరన్ క్యాంపులో వస్తున్న మెడికల్ రిపోర్ట్ ఆధారంగా పింఛన్లకు సంబంధించి అర్హులను అనర్హులుగా చేసి సంబంధించి అవకతవకలు జరుగుతున్నాయని కొంతమంది లబ్ధిదారులను తొలగించి నారు. ప్రభుత్వ వెంటనే స్పందించి అర్హులైన



పింఛన్దారులను అర్హులుగా గుర్తించి వారికి పింఛన్ అందేలా చూడాలని కోరుతూ అభ్యర్థుల తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండలంలోని ఏకు ల నాగ పల్లి గ్రామంలో రోడ్డు లేక దాదాపుగా రెండు సంవత్సరాల కిందట కంకర తోలి తార వేయకుండా. ప్రయాణికులకు గతంలో కంకర్ లో పడి కాళ్ళు చేతులు విరిగి ప్రమాదని గురయ్యారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆ కంకర్ రోడ్ లో తారు రోడ్డు వేసి ప్రయాణికులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుచున్నాము.తరిమెల గ్రామంలో బస్టాండ్ నందు. వర్షం వచ్చే బస్టాండు ఆవరణ నందు పూర్తిగా గుంతల మయంగా మారి వా వాహనదారులు ప్రజలు అనేక ఇబ్బందులతో గురవుతున్నారు ప్రభుత్వం వారు. మరియుఅధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ. అనంధా రావుపేట గ్రామంలో వీధిలైట్లు లేక ప్రజలు రాత్రి పురుగు పుట్ట ఉంటాయని బయటికి రావాలంటే.. చానా ఇబ్బందికి గురవుతున్నారు వెంటనే మండల అధికారులు. పంచాయతీ అధికారుల స్పందించి ఆ గ్రామంలో వెంటనే వీధిలైట్లు ఏర్పాట్లు చేసే విధంగా చూడాలని కోరుతున్నాము. మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు. అందరికీ పెండింగ్ బిల్లు ఉన్నాయని కూలీలందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వ వారు ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించి గ్రామాల్లో వలసలు పోకుండా ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరుతున్నాము. మరియు రాచేపల్లి లీడ్ క్యాప్ చే ప్పుల పరిశ్రమ ఓపెన్ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతున్నాము. మండలంలోని అన్ని గ్రామాలలో విష జ్వరాలు ప్రజలకు వస్తున్నాయని తెలియజేస్తున్నారు వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ వారు సిబ్బంది వెంటనే పరిశీలన చేసి ఎక్కడికి గ్రామాల్లో మెడికల్ క్యాంపు నిర్వహించాలని కోరుతున్నాము. పాల్గొన్నవారు రామాంజనేయులు జయరాముడు సూర్య ప్రకాష్ శ్రీనివాసులు లక్ష్మీనారాయణ ఆంజనేయులు. ధనాంజనీలు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మేకల పెద్దన్న. తదితరులు పాల్గొనడం జరిగింది

# అంబేద్కర్ విగ్రహంలో ఉన్న గంభీరం వెనుక ఎంతో విషాదం ఉంది ఆయన జీవితం మన జీవితానికి మార్గదర్శనం పరిటాల శ్రీరామ్

**అనంతపురం వార్తలు ప్రతినిధి 18 :**గరిమేకలపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, పరిటాల శ్రీరామ్ పరిటాల అనే 4అక్షరాలు లేకుండా రాప్తాడు అభివృద్ధి లేదన్న ఎంఎస్ రాజుఅంబేద్కర్ విగ్రహం ఎక్కడ చూసినా ఒక గంభీరం కనిపిస్తుందని.కానీ ఆ గాంభీరం వెనుక ఎంతో విషాదం ఉందని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండలం గరిమేకలపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం పండుగ వాతావరంలో జరిగింది. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్.నారాయణ చౌదరి సహకారంతో గ్రామంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చి డప్పులు వాయిస్తూ, టపాసులు పేలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ.సందడి చేశారు. విగ్రహాష్కరణ అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎంఎస్ రాజు అనేక పోరాటాలు చేసి ఈ స్థాయికి వచ్చారన్నారు. తాము చేసిన పోరాటాల్లో భాగమయ్యారన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవితాన్ని చదివితే.. కష్టాలు ఎలా ఉంటాయి.ఉన్నత స్థాయికి ఎలా ఎదగాలన్నది తెలుస్తుందన్నారు. అనేక వివక్షలను, అవమానాలను, ఎదురు దెబ్బలను తట్టుకుని ఉన్నత చదువులు చదివి దేశంలోనే ఒక మహోన్నత వ్యక్తిగా ఎదిగారన్నారు. అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో ఒక్క డిగ్రీ చేయాలంటే కష్టపడుతున్నామని. కానీ ఆ రోజుల్లోనే అనేక అవరోధాలు







ఎదుర్కొని 32డిగ్రీలు చేశారంటే అంబేద్కర్ శ్రమ ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. స్వాతంత్రం వచ్చే నాటికి దేశంలో కుల వివక్ష, మత గొడవలు ఉండేవని.ఇలాంటి సమయంలో అంబ ేద్కర్ రాజ్యాంగాన్ని రాసి.ఒక మార్గదర్శనం చేశారన్నారు. ఇప్పుడు ఇది దేశానికే కాకుండా ప్రపంచానికే ఆదర్శంగా మారిందన్నారు.ఆనాడు దళితులను చెరువులో నీరు కూడా తాకనివ్వకుండా అడ్డుకుంటున్న రోజుల్లో అంబేద్కర్ మార్పు చూపించారన్నారు. అదే స్పూర్తితో మా స్వగ్రామమైన వెంకటాపురంలో పరిటాల శ్రీరాములు దళితులకు బావిలో నీరు ఇచ్చి ఆదర్శంగా నిలిచారన్నారని దళితులు మాకు వెన్నంటే ఉండి అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. మా కుటుంబం ఎదుగుదల, పోరాటాల్లో దళితుల పాత్ర ఎంతో ఉందన్నారు. మరోవైపు ఎంఎస్ రాజు మాట్లాడుతూ దళితులు గతంలో చేసిన త్యాగాలు, కష్టాల గురించి పరిటాల శ్రీరామ్ గుర్తు పెట్టుకున్నారంటే.దానికి తామంతా కృతజ్ఞతలు చెప్పాలన్నారు.రాప్తాడు అభివృద్ధి గురించి చెప్పాలంటే పరిటాల అనే 4అక్షరాలు లేకుండా చెప్పలేమన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల ఎదుగుదల వెనుక పరిటాల కుటుంబం ఉందన్నారు. ఇక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన ఎల్.నారాయణ చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. మన దేశంలో ఎవరి మతం వారు ఆ దేవుళ్లకు మొక్కుతారని.. కానీ దేశం మొత్తం నమస్కరించేది ఒక్క అంబేద్కర్ కి మాత్రమేనన్నారు. ఇక్కడ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారంటేఇక్కడ చైతన్యం, ప్రశ్నించే వారు ఉన్నారని అర్థమన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఈ అంబేద్కర్ విగ్రహం ఒక దిక్సూచిగా ఉంటుందని ఎంఎస్ రాజు అభిప్రాయపడ్డారు.

# బ్రిడ్జిని నిర్మించాల్సిందే సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప

**అనంతపురం వార్తలు ప్రతినిధి 18 :**తపోవనం పోవు దారిలో ఉన్న రిషిత పబ్లిక్ స్కూల్ దగ్గర బ్రిడ్జిని నిర్మించి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది .ఈరోజు బ్రిడ్జి దగ్గర నిరాహార దీక్షల ప్రారంభ సందర్భంగా రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ .నల్లప్ప మాట్లాడుతూ నగరాభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని ప్రకటనలు చేస్తున్న పాలకులు రెండు కోట్ల రూపాయల లోపల ఖర్చు అయ్యే ఈ బ్రిడ్జిని ఎందుకు నిర్మించలేదని విమర్శించారు. తిక్క రంగయ్య స్వామి గుడి నుండి తపోవనం పోవు దారి పూర్తిగా గుంతల మయంగా ఏర్పడింది అని ఇక్కడ ప్రయాణం చేయాలంటే నడుము నొప్పులు, మెడ నొప్పులు ఖచ్చితంగా వాహనదారులకు రావాల్సిందేనని విమర్శించారు. మేము అధికారంలోకి వస్తే పల్లెలకు పోవు రోడ్లు వేస్తామని హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత ఆ మాటలు మరిచిపోయి



ఆదాయాల కోసం అడ్డదారులు తొక్కుతున్నారని విమర్శించాడు. నడిమి వంక సైడ్ వాల్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఇక్కడ నివసిస్తున్న కాలనీ లోని ప్రజలు వర్షాకాలం అంతా భయభ్రాంతులకు గురి అవుతున్నారని తెలిపారు. చిన్నపాటి వర్షం వచ్చిన రాత్రి పగలు జాగారం చేస్తున్నారని ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని తెలిపారు. లేకపోతే సిపిఎం పార్టీ మిగిలిన పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఈ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈరోజు జరిగిన రిలే నిరాహార దీక్షలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం తదితర పార్టీల మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నాగరాజు, మాజీ డిసిఎం ఎస్ చైర్మన్ జయ చంద్ర నాయుడు ,వైఎస్ఆర్సిపి నాయకులు రామచంద్ర,రంగంపేట గోపాల్ రెడ్డి,నిమ్మల నాగరాజు తెలుగు దేశం పార్టీ నాయకులు శంకర, తపోవనం రాజు, కాంట్రాక్టర్ రామ్మోహన్, సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి నగర కమిటీ సభ్యులు వెంకటనారాయణ, ప్రకాష్, ఇర్ఫాన్, మసూద్, వలీ, రాజు, జీవ, గఫూర్ ,లక్ష్మీనారాయణ, లక్ష్మీ నరసమ్మ, ఆదినారాయణ,మహేష్, గ్యాస్ రమణ, ఆటో రామాంజనేయులు, నాగేంద్ర, వరలక్ష్మి, సునీత, భాష, వెంకటేష్, ముసలప్ప, రాముడు, వీరన్న, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు. ఇట్లు ,నమస్కారములతో, వి.రామిరెడ్డి, సిపిఎం పార్టీ నగర కార్యదర్శి.

# "ఆదోని రైజింగ్ - ముంబై తరహా ప్రగతి"

**మున్సిపల్ ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ప్రమాణ స్వీకారం**
**పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి**
**-ఎమ్మెల్సీ బీటీ.నాయుడు హామీ**

**ఆదోని వార్తలు ప్రతినిధి టౌన్ : 18-08-2025:**ఈ రోజు ఆదోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఒక విశిష్టమైన వేడుకగా ఎమ్మెల్సీ బీటి.నాయుడు ఆదోని మున్సిపాలిటీ ఎక్స్–అఫీషియో సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు.. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణ ఉత్సాహభరితంగా మారి, ప్రజలు, నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..ముందుగా అన్న నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.. అనంతరం టిడిపి ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఎమ్మెల్యే పార్థసారథి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు..అనంతరం మున్సిపల్ కమిషనర్ కృష్ణ ఎమ్మెల్సీ గారిచే ప్రమాణ స్వీకారం చేయించారు..ఈ సందర్భం



గా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నేను"పుట్టి పెరిగిన ఊరిని అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఐటీ%ఉ% విద్యా శాఖ మంత్రివర్యులు గౌ శ్రీ నారా లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ..ఆదోని పట్టణ అభివృద్ధి కోసం అన్ని వర్గాల సహకారాన్ని తీసుకుంటూ అభివృద్ధి ప్రణాళికలు వేగవంతం చేస్తామని..ముఖ్యంగా పాత ఓవర్ బ్రిడ్జి, బసాపురం ఎస్ఎస్ ట్యాంకు,మౌలిక వసతులు, తాగునీరు, శుభ్రత, రహదారుల అభివృద్ధి, విద్యుత్ సౌకర్యం వంటి అంశాలను దశలవారీగా పరిష్కరిస్తామని,ఎన్డీఏ కూటమి నాయకులందరం కలిసి ఆదోనినీ రెండవ ముంబైగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, నీటి సంఘం జిల్లా చైర్మన్ టిప్పు సుల్తాన్, జనసేన ఇన్‌ఛార్జి నాయకర్ మల్లప్ప, టిడిపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఉమాపతి నాయుడు, బసాపురం రామస్వామి, సాయిబాబా, సౌదీ రావుఫ్, రామచంద్ర, గుడిసె కృష్ణమ్మ, భూపాల్ చౌదరి, శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం,ఉమాపతి నాయుడు ,మారుతి నాయుడు, వెంకటేష్ చౌదరి, ఆలూరు నియోజకవర్గ నాయకులు వీరభద్ర గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, బిజెపి నాయకులు విట్టా రమేష్ మరియు కార్యకర్తలు ,అభిమానులు,అధికారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమిలో.. విద్యారంగానికి చీకటి రోజులు..!

**వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా చీకటి జీ.ఓలు**
**- పరిపాలన చేతకాని మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి**
**- వినూత్న నిరసనలో వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి సంఘం నేతల విమర్శ**

**తిరుపతి వార్తలు ఆగస్టు.18:**కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి చీకటి రోజులు దాపురించాయని, అన్ని రకాల వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని, అందులో భాగంగానే విద్యార్థి సంఘాలు విద్యాసంస్థలకు వెళితే ప్రభుత్వ వైఫల్యాలు బయటకు వస్తాయన్న భయంతో అనుమతి లేకుండా జీ.ఓలు తీసుకువచ్చారని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ ప్రధాన ద్వారం ముందున్న అంబేద్కర్ విగ్రహంకు నివాళులు అర్పించి కళ్లకు నల్లగుడ్డలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల అణచివేతపై తీసుకువచ్చిన జీఓను వెంటనే రద్దు చేయాలని, లేని పక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతకు ముందు విద్యార్థి సంఘం నేతలు నారా లోకేష్ డౌన్.. డౌన్.. చీకటి జీ.ఓను వెంటనే రద్దు చేయాలి.. విద్యార్థి సంఘాల హక్కులను..కాపాడాలి..రాజ్యాంగ పరిరక్షణ.. జరగాలి.. అంటూ పెద్ద ఎత్తున నినదించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థి సంఘాలను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రభుత్వ తప్పిదాలపై ప్రశ్నించేందుకు అవకాశం లేకుండా తీసుకువచ్చిన జీ.ఓను ప్రతి ఒక్కరు వ్యతిరేఖించాలన్నారు. ఆ జీ.ఓ వల్ల విద్యార్థి సంఘాలు కంటే ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే పేద విద్యార్థులు ఎక్కువగా నష్టపోయే అవకాశముంటుందన్నారు. ప్రతిపక్షంలో తమ పోరాటాలకు విద్యార్థి సంఘాలను కలుపుకుని వెళ్లిన నారా లోకేష్ విద్యాశాఖకు మంత్రి అవగానే తన తప్పిదాలు బయటకు రాకుండా చేయడం కోసం విద్యార్థి సంఘాల కదలికలపై నిషేదాజ్ఞలు పెట్టడం దురదృష్టకరమన్నారు. విద్య రంగం పట్ల ఏ మాత్రం అవగాహనలేని నారా లోకేష్‌కు ఆ శాఖ అప్పగించడం వల్ల అనాలోచిత నిర్ణయాలు







తీసుకుంటున్నారని విమర్శించారు. విద్యార్థి సంఘాలపై నిషేదం విధించి చారిత్రక తప్పిదం చేసిన మంత్రి నారా లోకేష్ తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాడు–నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి పరచి పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం చదువులను దగ్గర చేస్తే కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షతో ఆ విధానాలను రద్దు చేసిందన్నారు. అంతేకాకుండా పాఠశాలల విలీనం పేరిట గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను లేకుండా చేయడం వల్ల పిల్లల చదువులకు వారి తల్లిదండ్రులు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మీషన్లు తగ్గించి నారాయణ విద్యాసంస్థలో అడ్మీషన్లు పెంచడానికి మంత్రి నారా లోకేష్ ఈ రకమైన విధానాలను అమలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నాశనమవుతున్నాయని,అందులో విద్యా వ్యవస్థ కుప్పకూలిపోయిందన్నారు. పిల్లల చదువులు గాల్లో దీపంలా తయారై వారి భవిష్యత్తు అంధకారంలోకి చేరుతోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, రెడ్ బుక్ రాజ్యాంగంను అమలు చేస్తూ నారా లోకేష్ తన అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వల్ల నాశనమవుతున్న విద్యార్థుల జీవితాలు పట్ల వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం నిరంతరం పోరాడుతుందని, తమపై ఎన్ని నిషేదాజ్ఞలు పెట్టినా వెనక్కు తగ్గే ప్రసక్తి లేదన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేఖంగా విడుదల చేసిన జీ.ఓను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, విద్యార్థి సంఘం నేతలు చెంగల్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, రఫి, ప్రదీప్, భానుప్రకాష్‌రెడ్డి, వినోద్, రాజేంద్ర, నరేష్, మునిరాజ, ప్రేమ్‌కుమార్, హరినాథ్, పార్థసారధి, యుగంధర్, సుధాకర్, ముని, ప్రభు, శేషరెడ్డి, వెంకట్ రమణ నాయక్, వీర నాగేంద్ర, హరిబాబు, నవీన్‌రెడ్డి, దినేష్‌కుమార్‌లు వున్నారు.

# మాతంగ ధర్మ ప్రబోధక్ కొరకు దరఖాస్తు కోరడమైనది

**శ్రీ మాతంగ మహాపీఠం గురూజీ స్వామి**



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 18 (వార్తలు):**లక్కిరెడ్డిపల్లి మండల దేవర చెరువు గండి రోడ్డు శ్రీ మాతంగ మహాపీఠం గురూజీ స్వామి పత్రికా ప్రకటన ఉమ్మడి జిల్లాల్లో శ్రీ మాతంగి మహాపీఠం ఆధ్వర్యంలో మండలానికి ఒకరు మాతంగ ధర్మ ప్రబోధక్ కులం వ్యవస్థను బలోపేతం కొరకు దరఖాస్తు కోరడమైనది. ఆసక్తి గల మాదిగ యువతీ, యువకులకు, పదో తరగతి , లేదా అంతకు పై చదువుకునే ఉన్న, దైవభక్తి, ధార్మిక , దేశభక్తి , కలిగిన వారి కోసం గొప్ప అవకాశం,చేయవలసిన పని ఆచార ,సంస్కృతి, అభివృద్ధి పనిచేయడానికి, మండల ధర్మ ప్రబోధకులుగా శ్రీ మాతంగ మహాపీఠం ఆధ్వర్యంలో గ్రామ, గ్రామాన, ధార్మిక చైతన్యపరిచే కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు. ఈ ధర్మ ప్రబోధక్ కు ప్రతినెల వారి సేవను గుర్తించి గౌరవ వేతనం, టిఏ , డి ఎ, ఇవ్వడం కాకుండా,ప్రతి సంవత్సరం వేతనం పెంచుతూ పోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమం ఈనెల 28 శ్రీ మాతంగి మహాముని జయంతి నాడు ఋషి పరంపరమైన వంటి పూజా ,సందేశం ఉంటుంది. ఈ ధర్మ ప్రబోధకులు చేయవలసిన ముఖ్య కార్యక్రమాలు యువతీ యువకులకు తమ కులం,చరిత్ర, కులం,గొప్పతనము,ఆచార్య,వ్యవహారాలు,ధార్మిక నిరాహారతి, ఉండే విధంగా సమాజంలో, ధార్మిక , చైతన్యం, తీసుకుని రావాలి మహా పీఠం స్వామీజీ తెలిపారు. ఇంటర్వ్యూ జరుగు స్థలం దేవర చెరువు, గండి రోడ్డు శ్రీ మాతంగ మహాపీఠం లక్కిరెడ్డిపల్లి ఇంటర్వ్యూ హాజరైన వారికి భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుంది. సంప్రదించవలసిన వారు మద్దిరేవుల రామాంజనేయులు సెల్ నెంబర్: 9177684226

# పుంగనూరు నియోజకవర్గంలో జనసేన జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది





**మదనపల్లి వార్తలు ప్రతినిధి 18 :**పుంగనూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ చిన్నా రాయల్ ఆహ్వానం మేరకు నిర్వహించిన జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో,తంబళ్ళపల్లి నియో జకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ గారు ప్రత్యేకంగా పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడారు ఈ సందర్భంలో సాయినాథ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలే మన సమస్యలు పేదల కోసం, యువత కోసం, ప్రతి ఒక్కరి హక్కుల కోసం పోరాడటానికే జనసేన స్థాపించబడింది. మన నాయకుడు శ్రీ పవన్ కల్యాణ్ ఆలోచనలతో ప్రేరణ పొందుతూ, పుంగనూరులో పార్టీ బలోపేతం దిశగా ఇది ఒక కొత్త ఆరంభం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు హస్తకళా చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిన మదు చంద్రగిరి ఇంచార్జ్ మనోహర్ పీలేరు ఇంచార్జ్ దినేష్ రాష్ట్ర అధికారి ప్రతినిధి కీర్తన మదనపల్లి ఏ ఎం సి చైర్మన్ జంగాల శివరాం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూజారి సురేంద్ర, పవన్ రెడ్డి, ఆవుల శంకర, ఉత్తన్న,తోట చంద్రమోహన్, మురళి, నాగేంద్ర మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారికి బెయిల్ మంజూరు కావాలని తిరుమల పాదయాత్ర







**పీలేరు వార్తలు ఆగస్టు.18:**అక్రమ కేసులో అరెస్టయిన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారికి త్వరగా బెయిల్ రావాలని ఆకాంక్షిస్తూ పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు నుంచి తిరుమలకు పాదయాత్ర పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఏమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి గారు ,పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి గారు , హరీశ్ రెడ్డి గారు , యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి గారు , విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చక్రధర్ గారు , జిల్లా యువత అధ్యక్షులు శివ ప్రసాద్ గారు , ఉపాధ్యక్షులు ద్వారక గారు ,భువనేశ్వర్ రెడ్డి గారు ,లోకనాథ రెడ్డి గారు , జెడ్పిటిసి రత్నశేఖర్ రెడ్డి గారు , యంపిపి సతీష్ రెడ్డి గారు , మండల కన్వీనర్ దండు జగన్ మోహన్ రెడ్డి గారు, మహిత ఆనంద్ గారు , హరిత పెద్దోడు గారు, ఉదయ్ గారు, షాకీర్ గారు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో వ్యక్తి మృతి





**అనంతపురం వార్తలు ప్రతినిధి 18:** అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ లో సాయంత్రం 5.30 గంటలకు కడపకు వెళ్లే ఆర్టీసీ బస్సులో బాబావలి (65) ఎక్కాడు.మార్గమధ్యలో బుక్కరాయ సముద్రం కు రాగానే అకస్మాత్తుగా గుండెపోటు తో మృత్యువాత పడ్డాడు.గమనించిన తోటి ప్రయాణికులు బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్ వద్ద బస్సును నిలిపి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు కుటుంబీకులకు ఫోన్ చేసి విషయం తెలిపారు.

# అల్లూరి: మరో అల్పపీడనం.... అతి భారీ వర్షాలు



**అల్లూరి జిల్లా వార్తలు :19:** బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం మరో 12 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని APSDMA ట్వీట్ చేసింది. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు పాటు కోస్తాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు, రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది, బుధవారం వరకు, అల్లూరి, విశాఖ అనకాపల్లి,కాకినాడ జిల్లాలో భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని తెలిపింది.

# అన్న పనేని వారి గూడెంలో ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ట





**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి18:**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం ఎస్ఎం పాషా రిపోర్టర్... లింగపాలెం మండలం అనపనేని వారి గూడెం, గ్రామంలో అన్న ఎన్టీఆర్ గారి విగ్రహ ఆవిష్కరణ భాగంగా, ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ తెలుగువాడి ఖ్యాతిని కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఒక మహానీయుడు అన్న ఎన్టీఆర్ అన్నారు రైతులు వ్యవసాయం చేయాలంటే ఒక ఎన్టీఆర్ చెప్పిన పనులు గుణాలను అనుగుణాలను రైతులు గుండెల్లో పెట్టుకొని వ్యవసాయం చేస్తున్నారన్నరు అన్న ఎన్టీఆర్ అంటే తెలుగు ప్రజలకు ఒక గౌరవం ఉందని ఎన్టీఆర్ స్థాపించిన. కార్యక్రమాలు తెలుగు ప్రజలు మర్చిపోలేకపోతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పీతల సుజాత అప్ కప్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ మాజీ శాసనసభ్యులు గంటా మురళి రామకృష్ణ మండల పార్టీ అధ్యక్షులు మరియు మఠం గూడెం సొసైటీ చైర్మన్ గరిమళ్ల చలపతిరావు ఓ బిళ్ళ నేని సూరిబాబు ఓ బ్బిళ్ళనేని వెంకన్నబాబు. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# పింఛన్లు తొలగింపు దారుణం




**ఆదోని వార్తలు ప్రతినిధి:**ఆదోని పట్టణం లో సబ్ కలెక్టర్ ముందు వికలాంగులు ధర్నా సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు వాల్మీకి రామాంజనేయులు, ఆదోని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు పి. హనుమంత రెడ్డి, విజేత మండల అధ్యక్షులు వై.దుగ్యప్ప, వీరాంజనేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యంగుల జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ... దివ్యాంగులకు రీ అసెస్మెంట్ క్యాంపులో పెన్షన్లు తొలగించడం దారమన్నారు. పింఛన్లు జారీచేసిన నోటీసులు కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అలాగే పెన్షన్లు పునరుద్ధరించాలని అయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ,ఆయా గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు..




**రామచంద్రాపురం, వార్తలు :** తెల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం తెల్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో నిర్వహించారు. ఈ పోటీలోని విజేతలకు తెల్లాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఈశ్వర గారి రమణ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో మరింత పోటీ తత్వం పెరుగుతుందని తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారల నుంచి వారిని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను శ్రద్ధగా విని ఆచరణలో పెడితే బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, సుభాష్, రాజు, మధుప్రియ, ఆశ, అవంతి, కిరణ్, దీపిక, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ప్రతీకగా బొల్లారం

**- రూ.2 కోట్ల 75 లక్షలతో గల్లి గల్లికి సిసి రోడ్లు**

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు వార్తలు :** పారిశ్రామికవాడగా పేరొందిన బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ కాలనీ, శక్తి ఎంక్లేవ్, శ్రీ రామ్ నగర్ కాలనీ, విఘ్నేశ్వర కాలనీ, బీరప్ప బస్తి, జ్యోతి నగర్, మల్లన్న బస్తి, బాలాజీ నగర్, ఓల్డ్ విలేజ్, తదితర కాలనీలలో 2 కోట్ల 75 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. స్థానిక నాయకుల ద్వారా నిరంతరం సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులోనూ మున్సిపాలిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, కమిషనర్ కిషన్, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా ఫిర్యాదులకు పరిష్కారం

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**కర్నూలు వార్తలు ప్రతినిధి:**ప్రజా సమస్యలను నిర్ణీత గడువులోగా సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 14 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. అంతకన్నా ముందు గార్గేయపురం డంప్ యార్డుల్లో ఘన వ్యర్థాలతో 15 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన ప్లాంట్ నిర్మాణ ప్రక్రియపై జపాన్ దేశానికి చెందిన నిపుణులతో కమిషనర్ చర్చించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, ఆర్ఓ జునైద్,



టిపిఆర్ఓ శ్రీనివాసులు, డిఈఈ గంగాధర్, క్రిష్ణలత, ఏఈ వైష్ణవి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వచ్చిన విన్నపాల్లో కొన్ని...

1. శ్రీరామ రెసిడెన్సీ ఓనర్స్ అసోసియేషన్ ప్లాట్‌లకు సంబంధించిన ఓపెన్ స్పేస్ చార్జీలు, హౌస్ ట్యాక్స్ లలో అవకతవకలు పరిష్కరించాలని క్రిష్ణప్ప, అశోక్ కుమార్ విన్నవించారు.
2. టిడ్కో ఇల్లు (కన్ఫర్మ్ అయినది) లో బాత్‌రూమ్ ఫిట్టింగ్స్, డోర్ ఇన్‌స్టాలేషన్ పూర్తి చేయలేదని వెంటనే పనులు పూర్తి చేయాలని %వీ%. రమణమ్మ విన్నవించారు.
3. బృందావన్ నగర్, రాజేశ్వరినగర్ ప్రాంతాల్లో 92 ప్లాట్లకు 60 అడుగుల రోడ్డు పూర్తి కాలేదని, వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని కే.యస్. మూర్తి, విజయ్ ఫిర్యాదు చేశారు.
4. జోహరాపురం ఇండిరమ్మ కాలనీ వాటర్ పైప్‌లైన్ కనెక్షన్ సాంక్షన్ అయింది.కానీ పొరుగు వాళ్ళు మునిసిపల్ ప్రదేశం ఆక్రమించడంతో పైప్‌లైన్ వర్క్ ఆగిపోయింది. అడ్డంకులు తొలగించి వెంటనే నీటి కనెక్షన్ కల్పించాలని హబీబ్ ఖాన్ ఫిర్యాదు చేశారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి.**
**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు:-**

**వార్తలూ ఆదోని ప్రతినిధి:** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు.మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని అర్జీలు మంత్రాలయం మండలం మాధవరం గ్రామానికి చెందిన కొట్టాల రామన్న సంబంధించి సర్వేనెంబర్ 607 నందు 4.28 ఎకరాల భూమి కొనుగోలు ద్వారా సంక్రమించినది సదరు భూమి ఆన్లైన్ నందు పేరు నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు. ఆదోని మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన ఎర్రి స్వామి సంబంధించి సర్వేనెంబర్ 41సి నందు 1.24 ఎకరాల ఉండగా ప్రస్తుతం సదరు భూమికి సంబంధించి సర్వే చేసి హద్దులు చూపవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు. కౌతలం మండలం పొదలకుంట గ్రామానికి చెందిన ఎంకమ్మకు సంబంధించి 82ఏ మరియు 82సి నందు 2.70 ఎకరాల భూమి పెద్దలు నుండి సంక్రమించినది ప్రస్తుతం సదరు భూమి ఆన్లైన్ నందు ఇనాం భూమిగా చూపిస్తున్నది.దయతో విచారణ చేసి నా యొక్క పేరు ను ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు డిఎల్పిఓ తిమ్మక్క, డి



ఎల్ డి వో బాలకృష్ణారెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, ఆర్టీవో పరిపాలన అధికారి రమాదేవి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీవుల్లా, గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఉప తహశీల్దారు బాబు, పౌర సరఫరాల శాఖ ఉప తహశీల్దారు రుద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి అని డిమాండ్

**కర్నూలు వార్తలు ప్రతినిధి:** 16-11-1937 శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారము రాయలసీమ కర్నూలులో ప్రధాన హైకోర్టు యే పెట్టాలి,కానీ పెట్టలేదు. రాయలసీమ ప్రాంత కర్నూలుకు ఆంధ్రా హైకోర్టు బెంచ్ యిస్థం అన్నారు నేటికీ యివ్వలేదు. యివ్వందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహం ముందు ఆంధ్ర హైకోర్టు బెంచ్ రాయలసీమ కర్నూలు కు వెంటనే యేర్పాటు చేయనందుకు ఇందుకు కే.నాగరాజు, టి.వెంకటేష్, జీ.వీ.కృష్ణమూర్తి.,ముగ్గురు అడ్వకేట్ లు నిరసన కార్యక్రమం చెయ్యడం అయినది.యిదే కాదు మన రాయలసీమ మొత్తం ప్రాంతానికి అన్ని రంగాలలో చాలా నష్టం జరుగుతున్నది. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో ఆంధ్రా మధ్య దక్షిణ కోస్తా అమరావతి అనేది ఆంధ్రప్రదేశ్ రాజధాని పూర్తిగా మునిగి పోయినది. మన రాయలసీమ ప్రాంత వేదవతి నదిపై వేదవతి ప్రాజెక్ట్, తుంగ భద్ర నది పై గుండ్రేవులా ప్రాజెక్ట్, కృష్ణా నదిపై సిద్దేశ్వరం అలుగు ప్రాజెక్ట్ నిర్మించి ఉంటే. యీ రోజు ఆంధ్రా ప్రదేశ్ కు రాజదానిగా చెప్పుకొనుచున్న అంధ్ర దక్షిణ మధ్య కోస్తా అమరావతి పూర్తిగా మునిగి పోయినా అంశం మనకు విధితమే. ఆంధ్రా కోస్తా మొత్తం ప్రాజెక్టులు నిండి కొన్ని వేల T.M.C నీరు సముద్రం పాలు అగుచున్నది. రాయలసీమ లో పై కనపరిచిన ప్రాజెక్టులు( అతి తక్కువ బడ్జెట్ ఈ ప్రాజెక్ట లకు అగును). కట్టి ఉంటే అమరావతి ఏమాత్రం మునగదు. యీ రోజు జరిగిన సంఘటన అమరావతి లోకి నీళ్ల రాకూడదని, ఆంధ్ర కొస్తలోని కొండవీటి వాగు,పాల వాగు లకు పెద్దయెత్తున గండి కొట్టడం జరిగినది. దీని ఫలితముగా ఆంధ్ర కోస్తా గుంటూరు జిల్లా రైతుల పంటభూముల్ దాదాపు 80 వేల ఎకరాలు మునిగి పోయి ఆ ప్రాంత రైతాంగానికి విపరీతముగా నష్టం జరిగినది. 2014 విభజిత శేషేంద్ర ఆంధ్రప్రదేశ్ కు ఆంధ్రా మధ్య దక్షిణ కోస్తా అమరావతి రాజధానిగా ఏమాత్రం పనికి రాని రాదూ అని జస్టిస్ శ్రీకృష్ణా కమిటీ శివరామ కృష్ణా కమిటీ లు చెప్పినవి. యిప్పుడు అమరావతి వీరు చెప్పినట్లే వరద ముంపుకు గురు అయినది. యిది మన విభాజిత శేషేంద్ర రాజధాని ఆంధ్ర మధ్య దక్షిణ కోస్తా అమరావతి పరిస్థితి. ఇట్లు, జి.వి.కృష్ణమూర్తి., కే.నాగరాజు టి.వెంకటేశ్వర్లు,




కర్నూలు, జిల్లా బారు న్యాయవాదులు, యీ రోజు తేది:18-8- 2025,సెల్ సంఖ్య:9502426954.

# సంక్షేమ హాస్టల్ కి రేగ్యులర్ వార్డెన్ ని నియామించాలి

**సాంఘిక సంక్షేమ హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలి**

**మెను పాటించని హాస్టల్**

**కర్నూలు వార్తలు ప్రతినిధి:**స్థానిక ఓర్వకల్లు మండలం కేంద్రంలో ఉన్న బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్ లో 6 మంది విద్యార్థులకు ఫూడ్ పాయిజన్ అవ్వడం జరిగింది. అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (RVF)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్ర నాథ్. ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అద్యక్షుడు అయ్యన్న.రైతు సంఘం మండల కార్యదర్శి సుదకార్.ఎఐ వైఎఫ్ మండల కార్యదర్శి మహబుబ్ బాషా. లు మాట్లడుతు సాంఘిక సంక్షేమ హాస్టల్ లో 100 మంది విద్యార్థులు ఉండగా తక్కువ సంఖ్యలో ఉన్న విద్యార్థులకు సరిగ్గా అన్నం లేకపోవడం చాలా బాధకరమైన విషం అని అన్నారు. అలాగే హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకు కుల్లిపోయిన కురగాయలతో చాలిచాలని అలాగే ఉడికి ఉడకాని అన్నం పెడుతున్నారు అని అన్నారు. అంతే కాకుండా సంక్షేమ హాస్టల్ లో మెను ప్రకారం విద్యార్థులకు అన్నం పెట్టాకుండ అంత నా ఇష్టమే అంటున వంట మాస్టర్ అని అన్నారు. అంతే కాకుండా సాంఘిక సంక్షేమ హాస్టల్ లో మౌళిక సదుపాయలు లేక విద్యార్థులు నాన అవస్థలు పడుతుంటే వార్డెన్ మాత్రం ఓర్వకల్లు ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ కు ఇన్చార్జ్ గా ఉండటం వల్ల విద్యార్థులు ను పట్టించుకోనే నాదుడే లేరు అని వారు అన్నారు. అనంతరం మండల ఎమ్మర్వో అఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి ఓర్వకల్లు



మండల ఎమ్మార్వో విద్యాసాగర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. స్పందించి ఎమ్మర్వో విద్యార్థుల సమస్యలు ఎవైన సరే తోందరగా తిరుస్తామని అలాగే విద్యార్థులకు మెరుగైన అహరం అందించేలా చేస్తానాని అలాగే వార్డెన్ పై చర్యలు తిసుకుంటామని వారు తేలిపారు. అనంతరం ఈ కార్యక్రమం లో నాయకులు మధు. రామ్. తదితరులు పాల్గొన్నారు

# గాయంతో ఇషాన్ కిషన్ ఔట్ దేశవాళీ హీరోకు కెప్టెన్సీ

ఏడాది కాలంగా జట్టుకు దూరమైన ఇషాన్ కిషన్ ఆసియా కప్ ( 2025) ముందే గాయపడ్డాడు. దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టి.. పునరాగమనం చేస్తాడనుకుంటే.. దులీఫ్ ట్రోఫీనుంచి అనూహ్యంగా దూరమయ్యాడు. ఈస్ట్ జోన్ సారథిగా ఎంపికైన ఈ చిచ్చరపిడుగు మెగా టోర్నీలో ఆడడం లేదని ధ్రువీకరించిన ఒడిశా క్రికెట్ సంఘం అతడి స్థానంలో మరో ఆటగాడిని తీసుకుంది. ఇషాన్ బదులు 27 ఏళ్ల ఆశీర్వాద్ స్వెయిన్‌ను స్క్వాడ్‌లోకి రాగా.. వైస్ కెప్టెన్‌గా ఉన్న అభిమన్యు ఈశ్వరన్ జట్టును నడిపిస్తాడని ఈస్ట్ జోన్ సెలెక్టర్లు తెలిపారు.'ఇషాన్ కిషన్ గాయంతో దులీప్ ట్రోఫీకి దూరమయ్యాడు. అతడి స్థానంలో ఒడిశా వికెట్ కీపర్, బ్యాటర్ ఆశీర్వాద్ స్వెయిన్ ఈస్ట్ జోన్ స్క్వాడ్‌లోకి తీసుకున్నాం. సందీప్ పట్నాయక్‌కు అతడు బ్యాకప్‌గా ఉంటాడు. యువకెరటం స్వస్తిక్ సమాల్‌ను స్టాండ్ బైగా ఎంపిక చేశాం' అని ఒడిశా క్రికెట్ సంఘం సోమవారం ఎక్స్ వేదికగా వెల్లడించింది. దులీప్ ట్రోఫీలో ఆగస్టు 28న నార్త్ జోన్‌తో ఈస్ట్ జోన్ తలపడనుంది.ఐపీఎల్ 18వ సీజన్‌లో



సెంచరీతో మెరిసిన ఇషాన్ జాతీయ జట్టులో చోటు కోసం నిరీక్షిస్తున్నాడు. అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ మాంచెస్టర్ టెస్టులో పంత్ గాయపడిన తర్వాత అతడికి పిలుపు వస్తుందని ఊహించారంతా. కానీ, ఇషాన్ మాత్రం అయిష్టం చూపించడంతో తమిళనాడుకు చెందిన ఎన్ జగదీశన్‌ను ఎంపిక చేశారు సెలెక్టర్లు. ఈస్ట్ జోన్ స్క్వాడ్ : అభిమన్యు ఈశ్వరన్(కెప్టెన్), సందీప్ పట్నాయక్, విరాట్ సింగ్, దినేశ్ దాస్, శ్రీదామ్ పాల్, శరన్‌దీప్ సింగ్, కుమార్ కుషగ్ర, రియాన్ పరాగ్, ఉత్కర్ష్ సింగ్, మనీషి, సూరజ్ సింధు జైస్వాల్, ముకేశ్ కుమార్, మహ్మద్ షమీ, ఆశీర్వాద్ స్వెయిన్.స్టాండ్ బై ప్లేయర్లు : ముఖ్తర్ హుస్సేన్, వైభవ్ సూర్యవంశీ, స్వస్తిక్ సమాల్, సుదీప్ కుమార్, రాహుల్ సింగ్.

# కుర్రాళ్లు రాణిస్తున్నారు ఆసియా కప్‌లో బుమ్రాను ఆడించడం రిస్కే

ఆసియా కప్ స్క్వాడ్ ఎంపిక కోసం సెలక్టర్లు మంగళవారం ముంబైలో సమావేశం కానున్నారు. నేను అందుబాటులో ఉంటానని చెప్పడంతో జస్ప్రీత్ బుమ్రాస్క్వాడ్‌లో ఉండడం దాదాపు ఖాయమనిపిస్తోంది. బౌలింగ్ యూనిట్‌కు పెద్దన్నలా వ్యవహరించే బుమ్రా టీమ్‌లో ఉంటే ఆ ధైర్యమే వేరు. కానీ, వర్క్‌లోడ్ కారణంగా కొంత కాలంగా కొన్ని మ్యాచ్‌లే ఆడుతున్న ఈ యార్కర్ కింగ్ ఆసియా కప్‌లో గాయపడితే పరిస్థితి ఏంటీ?.. మరికొన్ని రోజులు అతడు జట్టుకు దూరం అవుతాడు కదా? అని పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భారత్‌కు బుమ్రా చాలా కీలకం. త్వరలో స్వదేశంలో వెస్టిండీస్ దక్షిణాఫ్రికా తో జరిగే సిరీస్‌లకు అతడు ఫిట్‌గా, ఫామ్‌తో ఉండడం చాలా ముఖ్యం. అందుకనే ఆసియా కప్‌లో బుమ్రాను ఆడించడం రిస్క్ అంటున్నారు విశ్లేషకులు. ఎందుకంటే.. నిరుడు పొట్టి వరల్డ్ కప్ ఛాంపియన్లుగా నిలిచిన భారత్.. బుమ్రా గైర్హాజరీలోనే 20 మ్యాచ్‌లు ఆడింది. అందులో ఏకంగా 17 విజయాలతో అదరగొట్టింది.పొట్టి ఫార్మాట్ జట్టులో బుమ్రా లేకున్న భారత బౌలింగ్ పస తగ్గలేదు. యువ పేసర్లు అర్ష్‌దీప్ సింగ్ , అవేశ్ ఖాన్, హర్షిత్ రానా అద్భుతంగా బౌలింగ్ చేసి జట్టుకు విజయాలు కట్టబెట్టారు. ఐపీఎల్ 18వ సీజన్లో ఇంగ్లండ్ పర్యటనలో మూడఅత్యధిక వికెట్లతో పర్పుల్ క్యాప్



అందుకున్న ప్రసిధ్ కృష్ణ కూడా నిలకడగా రాణిస్తున్నాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యా ఉండనే ఉన్నాడు. అందుకే.. బుమ్రా లేకున్నా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గడ్డపై టీమిండియా చెలరేగుతుందని అభిప్రాయపడుతున్నారు.ఇంగ్లండ్ పర్యటనలో మూడే టెస్టులు ఆడిన బుమ్రా ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. అక్టోబర్ %-% నవంబర్‌లో భారత జట్టు సొంతగడ్డపై వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఆడనుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉన్న టీమిండియాకు ఈ రెండు సిరీస్‌లో విజయం సాధిస్తే టాప్‌లోకి దూసుకెళ్లే అవకాశముంది. సో.. కచ్చితంగా బుమ్రా ఆడితే శుభ్‌మన్ గిల్ సేన ప్రత్యర్థుల భరతం పట్టడం ఖాయం. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా ఆసియా కప్ ప్రారంభం కానుంది.

# స్వియాటెక్ అలవోకగా చెమటోడ్చి ఫైనల్ చేరిన ఇటలీ కెరటం

వరల్డ్ మూడో సీడ్ ఇగా స్వియాటెక్ కోర్టులో యూఎస్ ఓపెన్ సన్నాహక టోర్నీలో జోరు చూపిస్తోంది. ఈమధ్యే వింబుల్డన్ విజేతగా నిలిచిన ఆమె సిన్సినాటి ఓపెన్ టోర్నమెంట్ ఫైనల్లో అడుగుపెట్టింది. ఉత్కంఠగ సాగిన సెమీఫైనల్లో ఎలీనా రిబాకినాను చిత్తుగా ఓడించింది. రెండో సెమీస్‌లో ఏడోసీడ్ జాస్మినె పొలొని అతికష్టమ్మీద గెలిచింది. తద్వారా రెండోసారి డబ్ల్యూటీఏ 1000 ఫైనల్‌కు దూసుకెళ్లింది.సెమీఫైనల్లో రిబాకినా హోరాహోరీగా తలపడ్డారు. తొలిసెట్‌ను 7-5తో గెలుచుకున్న స్వియాటెక్ రెండో సెట్‌లో మరింత దూకుడు కనబరిచింది. రెండో ఫైనలిస్ట్ జాస్మినే పొలోని (ఇటలీ) మాత్రం చెమటోడ్చాల్సి వచ్చింది. అన్‌సీడెడ్ వెరోనికా కుదెర్మొటోవా ధాటికి రెండో సెట్ కోల్పోయినా.. ఆ తర్వాత పుంజుకొని మూడో సెట్ కైవసం చేసుకుంది. పొలోని %-% స్వియాటెక్ మ్యాచ్ విషయానికొస్తే.. మెరుగైన రికార్డు ఉంది. ఇప్పటివరకూ ఇరువురు ఐదుసార్లు తలపడగా అన్నింటా విజయం సాధించింది. ఆగస్టు 24నుంచి యూఎస్ ఓపెన్ ప్రారంభం అవుతుంది.



# ధోని వల్లే నా కెరీర్ ముగిసింది గెలిపించినా జట్టు నుంచి తీసేశారు

భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఇప్పుడు తన రికార్డుల వల్ల కాకుండా, మాజీ ఆటగాళ్ల ఆరోపణలతో వార్తల్లో నిలుస్తున్నారు. ధోనీ వల్లే తమ కెరీర్‌లు ముగిసిపోయాయని కొందరు ఆటగాళ్లు ఆరోపిస్తున్నారు. ఇటీవల, భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ 2008లో ధోనీ తనను జట్టు నుంచి తప్పించడంతో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అవ్వాలని అనుకున్నానని వెల్లడించారు. ఇప్పుడు మరో ఆటగాడు కూడా ధోనీపై ఇదే విధమైన ఆరోపణలు చేశారు. ఆ ఆటగాడు మరెవరో కాదు, మాజీ పేసర్ ఇర్ఫాన్ పఠాన్ మాజీ భారత పేసర్ ఇర్ఫాన్ పఠాన్ ఇటీవల,



శ్రీలంకలో తాము ఒక మ్యాచ్ గెలిపించిన తర్వాత కూడా తనను జట్టు నుండి ఎలా తొలగించారో వెల్లడించారు. "నా బ్రదర్ యూసుఫ్ పఠాన్, నేను శ్రీలంకలో ఆ మ్యాచ్ గెలిపించాం. ఆ మ్యాచ్‌లో చివరి 27-28 బంతుల్లో 60 పరుగులు కావాల్సి ఉండగా, మేము గెలిచాం. ఏ ఇతర ఆటగాడు ఇలా చేసి ఉన్నా, అతను ఏడాది పాటు జట్టుకు దూరం అయ్యేవాడు కాదు" అని ఇర్ఫాన్ అన్నారు.

# ఫ్లాట్ రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్ గృహ రుణగ్రహీతలకు ఏది ఉత్తమం

గృహ రుణం తీసుకునేటప్పుడు రుణగ్రహీ తలు వడ్డీరేట్లపై వివేకంతో నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే లక్షల రూపాయల్లో నష్టపోవాల్సి ఉంటుంది. ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్, రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్ గురించి మీకు తెలుసా? వాటి మధ్య తేడాలు? ఏది లాభమో పరిశీలిస్తే..ఫ్లాట్ రేట్ అంటేరుణంపై ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్ అంటే.. మీరు తీసుకున్న మొత్తం రుణంపై ఎంచుకున్న కాలపరిమితి అంతా వడ్డీరేటు ఒకేలా ఉంటుంది. ఏ రకంగానూ ఇందులో మార్పుండదు. ఫలితంగా మీ నెలవారీ ఈఎంఐలు రుణం ఆరంభంలో ఎలా ఉంటాయో.. రుణం ఆఖర్లో కూడా అలాగే ఉంటాయి. ఇందులో వడ్డీని రుణగ్రహీతలు అధికంగా చేయాల్సి వస్తుంది. రుణంపై ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్‌తో ఈఎంఐ ఎంత? ఉంటుంది అన్నది ఆన్‌లైన్‌లో లభించే క్యాలిక్యులేటర్‌లోనూ చూసుకోవచ్చు.రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్ అంటే తీసుకున్న రుణంలో నెలనెలా చెల్లించగా మిగిలిన అసలు రుణ మొత్తాల ఆధారంగానే వడ్డీని ఈ రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్ విధానంలో లెక్కిస్తారు. అంటే ప్రతీ నెలా వడ్డీ మొత్తాలు తగ్గుతూపోతాయన్నమాట. ఒకవేళ బ్యాంక్ తమ వడ్డీరేట్లకు కోత పెడితే మీ ఈఎంఐలు సైతం తగ్గుతాయి. మహేశ్ వేర్వేరుగా రూ.15లేదా కాలప రిమితి




తగ్గుతుంది. దీనివల్ల రుణగ్రహీతపై చాలాచాలా వడ్డీభారం దిగొస్తుంది. ఆన్‌లైన్‌లో లభించే క్యాలిక్యులేటర్ ద్వారా పరిశీలించవచ్చు.ఉదాహరణ..సురేశ్, మహేశ్ వేర్వేరుగా రూ.15 లక్షల గృహ రుణాన్ని 8.5 శాతం వార్షిక వడ్డీరేటుకు 25 ఏండ్ల కాలపరిమితితో తీసుకున్నారు. అయితే సురేశ్ రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్‌ను ఎంచుకున్నాడు. కానీ మహేశ్ ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్‌తో తీసుకున్నాడు. దీంతో సురేశ్ ఈఎంఐ రూ.12,078గా, రుణంపై చెల్లించే వడ్డీ రూ.21,23,522గా ఉన్నాయి. మొత్తం 25 ఏండ్లలో రూ.36,23,522 చెల్లించాల్సి వస్తున్నది. అయితే మహేశ్ ఈఎంఐ రూ.15,625గా, వడ్డీ రూ.31,87,500గా ఉన్నాయి. మొత్తం 25 ఏండ్లలో రూ.46,87,500 చెల్లించాల్సి వస్తున్నది. దీంతో రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్‌ను ఎంచుకోవడం వల్ల సురేశ్‌కు ఇంటి రుణంపై రూ.10,63,978 మేర వడ్డీ భారం తగ్గినట్టవుతున్నది.

# స్టాక్ మార్కెట్‌లో గర్జన 1095 పాయింట్లు ఎగబాకిన సెన్సెక్స్, కారణాలివే

(ఆగస్టు 18న) భారత స్టాక్ మార్కెట్ ఉత్సాహంగా దూసుకెళ్తుంది. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ భారీ లాభాలతో కొనసాగుతున్నాయి. రష్యా నుంచి ఆయిల్ సరఫరా ఆందోళనలు తగ్గడం, అలాగే న్యూ ఢిల్లీలో ప్రతిపాదిత జీఎస్టీ సంస్కరణలపై ఆశావాదం ఈ ర్యాలీకి ఊపునిచ్చాయి. దీంతో ఈ ఉదయం మార్కెట్ ఓపెన్ అయిన కాసేపటికే సెన్సెక్స్ 304 పాయింట్లు (0.38%) ఎగసి 80,565 వద్ద, నిఫ్టీ 50 రాకెట్‌లా 132 పాయింట్లు (0.54%) పెరిగి 24,619 ఇంకా పాజిటివ్ దిశగా కొనసాగుతున్నాయి.ఈ క్రమంలోనే ఉదయం 9.38 గంటల నాటికి సెన్సెక్స్ 1095 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 355, బ్యాంక్ నిఫ్టీ 711, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 630 పాయింట్లు లాభపడ్డాయి. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే లక్షల కోట్ల రూపాయలను దక్కించుకున్నారు.సెక్టార్లలో హవాసెక్టోరియల్ ఇండెక్స్‌ల విషయానికొస్తే, ఫార్మా, హెల్త్‌కేర్ సెక్టార్లు మినహా మిగతా అన్ని గ్రీన్ జోన్‌లో ట్రేడ్ అవుతున్నాయి. ఆటో స్టాక్స్ 1.1% లాభంతో దూసుకెళ్లగా, ఫైనాన్షియల్ స్టాక్స్ 0.4% పెరిగాయి. బ్రాడర్ మార్కెట్‌లో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 1.02%, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.85% లాభపడ్డాయి. ఈ లాభాలు చూస్తే చిన్న, మధ్య తరగతి కంపెనీలు కూడా మంచి జోష్‌లో ఉన్నాయని అర్థమవుతోంది. సెన్సెక్స్‌లో లార్సెన్



అండ్ టుబ్రో, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, సన్ ఫార్మా మినహా దాదాపు అన్ని స్టాక్స్ గ్రీన్‌లోనే ట్రేడ్ అవుతున్నాయి.అప్‌గ్రేడ్ గుడ్ న్యూస్భారత ఆర్థిక వ్యవస్థ విషయంలో ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ భారత్‌కు లాంగ్ టర్మ్ సావరిన్ క్రెడిట్ రేటింగ్‌ను - నుంచికి, షార్ట్-టర్మ్ రేటింగ్‌ను %ూ%-3 నుంచి %ూ%-2కి అప్‌గ్రేడ్ చేసింది. దీనిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందిస్తూ ఈ అప్‌గ్రేడ్ భారత ప్రభుత్వం సమర్థవంతమైన ఆర్థిక విధానాలను ప్రతిబింబిస్తుందని పేర్కొంది. ఆర్థిక నిపుణులు కూడా ఈ రేటింగ్ అప్‌గ్రేడ్‌ను స్వాగతిస్తూ, దీని వెనుక జాగ్రత్తగా రూపొందించిన ఆర్థిక విధానాల ప్రభావం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇన్వెస్టర్లకు అలర్ట్.. మార్కెట్ ట్రెండ్ చూస్తే ఇన్వెస్టర్లకు ఆశావాదం కనిపిస్తోంది. రష్యా-యూఎస్ చర్చలు, జీఎస్టీ సంస్కరణలపై సానుకూల వార్తలు మార్కెట్‌ను బూస్ట్ చేశాయి. కానీ ఫార్మా, హెల్త్‌కేర్ సెక్టార్లు కాస్త వెనుకబడినందున, ఈ సెక్టార్లలో ఇన్వెస్ట్ చేసే వారు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ స్టాక్స్ కూడా మంచి గ్రోత్ చూపిస్తున్నాయి. కాబట్టి రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నవారు వీటిపై ఓ కన్నేయొచ్చు.

# రెండో రోజు తగ్గిన బంగారం, వెండి ధరలు ఎంతకు చేరాయంటే

దేశంలో గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. అయినప్పటికీ 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర లక్ష రూపాయలకుపైగా ఉంది. ఈ క్రమంలో ఆగస్ట్ 18, 2025న ఉదయం 6.30 గంటల నాటికి గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,01,170కి చేరగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 92,740 స్థాయిలో ఉంది.నిన్నటి ధరలతో పోలిస్తే బంగారం ధరలు స్వల్పంగా రూ. 10 తగ్గాయి. అదే సమయంలో వెండి ధర కిలోకు రూ.100 తగ్గి, రూ. 1,16,100 వద్ద ఉంది. అయితే, ఇతర ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయనేది ఇక్కడ తెలుసుకుందాం.ఇతర నగరాల్లో బంగారం, వెండి ధరలుమరోవైపు హైదరాబాద్, విజయవాడ, చెన్నైలలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,170గా ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 92,740గా ఉంది. వెండి ధర కిలోగ్రాముకు రూ. 1,26,100గా నమోదైంది. ఇది ఢిల్లీలో (రూ. 1,16,100) కంటే అధికం. ముంబై,



బెంగళూరు, కోల్‌కతా, పాట్నాలలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,170, 22 క్యారెట్ల బంగారం రూ. 92,940గా ఉంది. వెండి ధర రూ. 1,16,900 వద్ద ఉంది. ఈ ధరల వ్యత్యాసాలకు స్థానిక పన్నులు, రవాణా ఖర్చులు, డిమాండ్ వంటి అంశాలు కారణమని నిపుణులు చెబుతున్నారు.ధరల తగ్గుదలకు కారణాలుబంగారం, వెండి ధరల తగ్గుదలకు అనేక అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ బలపడటం వల్ల బంగారం ధరలపై ఒత్తిడి పెరిగింది. డాలర్ బలంగా ఉన్నప్పుడు, బంగారం కొనుగోలు ఖర్చు ఎక్కువ అవుతుంది. దీనివల్ల డిమాండ్ తగ్గుతుంది. ఫలితంగా, బంగారం ధరలు తగ్గుముఖం పడతాయి. ఇటీవలి కాలంలో బంగారం ధరలు గణనీయంగా పెరిగాయి. దీనివల్ల పెట్టుబడిదారులు తమ లాభాలను కాపాడుకోవడానికి బంగారం అమ్మకాలవైపు మొగ్గు చూపారు. ఈ అమ్మకాల ఒత్తిడి ధరల తగ్గుదలకు దారితీసింది. ఇదే సమయంలో వెండి ధరలు కూడా క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి.

# ట్రైన్ టికెట్ క్యాన్సిల్ చేస్తే ఎంత డబ్బు వాపస్ వస్తుందో తెలుసా




పండుగలు, వివాహాల సీజన్ వచ్చిందంటే చాలు. రైళ్లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడిపోతుంటాయి. రైళ్ల టికెట్లకు డిమాండ్ విపరీతంగా పెరిగిపోతుంది. అందుకే చాలామంది ముందుగానే ప్రయాణానికి టికెట్ బుక్ చేసుకుంటారు. అయితే అనుకోని పరిస్థితుల్లో ప్రయాణాన్ని రద్దు చేసుకోవాల్సిన అవసరం తలెత్తుతుంది. అలాంటి సందర్భాల్లో టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు ఎంత ఉంటాయో ముందే తెలుసుకోవడం అవసరం. ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ నిబంధనల ప్రకారం, టికెట్ రద్దు చేసే సమయం, తరగతిని బట్టి ఛార్జీలు మారుతూ ఉంటాయి. ప్రత్యేకంగా తరగతులపై జీఎస్టీ అదనంగా వసూలు చేస్తారు.

# అలుపెరగని రవితేజం



అగ్రహీరో రవితేజ తాజా సినిమా 'మాస్ జాతర' త్వరలో విడుదల కానుంది. ప్రస్తుతం ఆయన కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటైర్టైనర్‌ను చేస్తున్నారు. ఈ ఏడాది చివరికల్లా ఆ సినిమా షూటింగ్ పూర్తవుతుందని సమాచారం. ఇదిలావుంటే.. వచ్చే ఏడాది రెండు సినిమాలను రవితేజ లైన్లో పెట్టినట్టు తెలుస్తున్నది. అందులో ఒక చిత్రానికి శివ నిర్వాణ దర్శకుడు. నిన్ను కోరి, మజిలీ చిత్రాలతో శివ నిర్వాణ మంచి దర్శకునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. విజయ్ దేవరకొండ 'ఖుషీ' తర్వాత ఆయన నుంచి సినిమా రాలేదు. ప్రస్తుతం ఆయన రవితేజ కోసం ఓ యాక్షన్ థ్రిల్లర్ కథను సిద్ధం చేశారట. ఈ కథ రవితేజకు కూడా బాగా నచ్చిందట. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్టు సమాచారం. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. దీనితోపాటు 'కలర్‌ఫొటో' దర్శకుడు సందీప్‌రాజ్ కథను కూడా రవితేజ ఓకే చేశారట. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించే ఈ సినిమా వచ్చే ఏడాది మధ్యలో సెట్స్‌కు వెళుతుందని తెలిసింది. మొత్తంగా జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసపెట్టి సినిమాలు చేస్తూ దూసుకెళ్తున్నారు మాస్ మహారాజ్ రవితేజ

## 'మజ్ను' బ్రేక్ ఇచ్చింది 'గీతాంజలి' అలా సెట్ అయింది



జగపతి బాబు వ్యాఖ్యాతగా 'జయమ్ము నిశ్చయమ్మురా' షో చేస్తున్నారు. మొదటి ఎపిసోడ్‌కి నాగార్జున అతిథిగా హాజరయ్యారు. కెరీర్ బిగినింగ్ జ్ఞాపకాలను సరదా షేర్ చేశారు. నాగార్జున, జగపతి బాబు తమ మధ్య అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తాను నటుడిగా మారేందుకు నాగార్జున ప్రోత్సాహం కారణమని జగపతిబాబు చెప్పారు. ఈ ఎపిసోడ్ 'జీ 5' ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అలాగే గీతాంజలి సినిమా ఎలా సెట్ అయిందనేది చెప్పుకొచ్చారు. ఆయన మాట్లాడుతూ 'నేను నటించిన మొదటి సినిమాను 'నాగేశ్వరావుగారి అబ్బాయి' అని ప్రేక్షకులు చూశారు. కొందరు మెచ్చుకున్నారు. మరికొందరు విమర్శించారు. ఇంకొందరికి నేను నచ్చలేదు. తర్వాత సినిమాలు చేయమంటున్నారు కదా అని ఓ అరడజను సినిమాలు చేశా. అలా వచ్చిన సినిమాల్లో 'మజ్ను' బ్రేక్ ఇచ్చింది. 'నాగార్జునలో నటుడు ఉన్నాడు' అని ప్రేక్షకులకు నమ్మకం కలిగించిన చిత్రమది. కమర్షియల్ చిత్రాల్లో 'ఆఖరి పోరాటం' సక్సెస్ అయింది. రాఘవేంద్రరావు, హీరోయిన్ శ్రీదేవి వల్లే అది కుదిరింది. ఆ సినిమాలో నేనొక బొమ్మలా ఉన్నానంతే. నాకు నచ్చిందే చేయాలని ఫిక్స్ అయిపోయా. మణిరత్నం దర్శకత్వం వహించిన 'మౌనరాగం' బాగా నచ్చింది. ఆయన తెరకెక్కించే సున్నితమైన కథలకు సరిపోతానని నాకు అనిపించింది. ఆయన వాకింగ్‌కు వెళ్లే పార్క్ వివరాలు తెలుసుకుని, నెలపాటు ఆయన వెంటపడ్డా. పది నిమిషాలు కలిసి నడిచిన తర్వాత ఆయన టెన్నిస్ ఆడేందుకు వెళ్లిపోయేవారు. చివరకు ఏదోలా ఒప్పించా. అలా గీతాంజలి సినిమా కుదిరింది. ఆయన తమిళంలో ఆ సినిమా తీయాలనుకున్నారు. తెలుగులో తీసి, మార్కెట్ పెంచుకోండని ఆయనకు చెప్పా. మేం అనుకున్నట్లుగానే ఆ సినిమా హిట్ అయింది. ఆయనకు టాలీవుడ్‌లో క్రేజ్ దక్కింది' అని నాగార్జున చెప్పారు.

# కేక పెట్టించిన కృతి పాప బేబమ్మ అందాలతో అదరగొట్టిందిగా




కృతి శెట్టి తెలుగు, తమిళ సినిమాల్లో పని చేస్తూ బిజీగా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్. చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించిందిఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. కృతిశెట్టికి 2021లో వచ్చిన తెలుగు చిత్రం ఉప్పెనతో గుర్తింపు లభించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి విజయం సాధించింది. బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కిన ఉప్పెన సినిమా భారీ విజయాన్ని అందుకుంది. అలాగే ఈ సినిమాలో కృతిశెట్టి నటనకు ప్రశంసలు అందాయి. ఆ తర్వాత ఆమె శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు వంటి చిత్రాల్లో నటించి వరుస విజయాలతో హ్యాట్రిక్ సాధించింది. అయితే, ఆ తర్వాత ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, కస్టడీ, మనమే వంటి కొన్ని చిత్రాలు కమర్షియల్ గా నిరాశపరిచాయి. దీంతో తెలుగులో కృతిశెట్టికి అవకాశాలు తగ్గాయి ప్రస్తుతం ఈ చిన్నది తమిళ సినిమాలపై దృష్టి సారించింది. మూడు తమిళ ప్రాజెక్టుల్లో నటిస్తోంది. ప్రస్తుతం ఈ చిన్నది ప్రదీప్ రంగనాథ్ సరసన ఓ సినిమాలో నటిస్తుంది. లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాకు విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇక కృతిశెట్టి సినిమాల స్పీడ్ తగ్గించేసింది. కెరీర్ బిగినింగ్ లో వరుస సినిమా ఆఫర్స్ అందుకున్న ఈ చిన్నది. ఆతర్వాత ఆఫర్స్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఎదురైంది. ఉప్పెన సినిమా, బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్ సినిమా తర్వాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయి. ప్రస్తుతం సినిమాలతో కంటే సోషల్ మీడియాతో బిజీగా మారిపోయింది ఈ చిన్నది.

# రెండేళ్లలో మెగా హీరోలు 8 ఫ్లాపులు ఇచ్చారా బన్నీ ఒక్కడే నిలబడ్డాడు



టాలీవుడ్‌లో మెగా ఫ్యామిలీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మెగా ఫ్యామిలీ నుంచి చిరంజీవి, పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, అల్లు శిరీష్ లాంటి ఎనిమిది మంది హీరోలు ఉన్నారు. వీరి సినిమాలు ప్రతీ ఏడాది ప్రేక్షకుల ముందు వస్తుంటాయి. కానీ, ఇటీవల కాలంలో వీరి సినిమాలు బాక్సాఫీస్ దగ్గర సత్తా చూపలేకపోతున్నాయి. గత రెండు సంవత్సరాల్లో ఈ కుటుంబానికి చెందిన ఎనిమిది సినిమాలు డిజాస్టర్లుగా నిలిచి, దాదాపు రూ.400 కోట్లకు పైగా నష్టాలను తీసుకొచ్చినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అల్లు అర్జున్ మాత్రం పుష్ప 2తో ఇండస్ట్రీ రేంజ్ హిట్‌ను అందుకున్నారు. మిగిలిన మెగా హీరోలతో పోలిస్తే ఆయన సినిమా కమర్షియల్‌గా కూడా భారీ విజయాన్ని సాధించింది. 2023లో చిరంజీవి హీరోగా వచ్చిన భోళా శంకర్ సినిమా ఘోర పరాజయాన్ని చవిచూసింది. మెహర్ రమేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం తక్కువ బజ్‌తో వచ్చినా, ఆఖరికి రూ.55 కోట్ల వరకు నష్టం మిగిల్చినట్టు సమాచారం. ఇక పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద అతిపెద్ద డిజాస్టర్‌గా నిలిచి రూ.85 కోట్ల నష్టం మిగిల్చింది. అలాగే, సాయి ధరమ్ తేజ్‌తో కలిసి నటించిన బ్రో చిత్రం కూడా డిజప్పాయింట్ చేసి రూ.40 కోట్ల నష్టాన్ని తీసుకొచ్చింది. పవన్ నుండి రాబోయే ఓజీపై మెగా అభిమానుల ఆశలు పెట్టున్నారు. ఇక శంకర్ దర్శకత్వంలో తెరకెక్కి భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చిన గేమ్ ఛేంజర్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ చిత్రం సంక్రాంతికి విడుదలై భారీ హైప్ మధ్య రిలీజ్ అయినా, చివరకు దాదాపు రూ.100 కోట్ల నష్టాన్ని మిగిల్చింది. వరుణ్ తేజ్ నటించిన గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్, మట్కా.. ఈ మూడు సినిమాలూ వరుసగా ఫెయిలయ్యాయి. ఈ మూడు చిత్రాలు కలిపి దాదాపు రూ.80 కోట్ల నష్టాన్ని తెచ్చినట్టు ట్రేడ్ వర్గాల అంచనా. ఉప్పెనతో మంచి హిట్ అందుకున్న వైష్ణవ్ తేజ్, ఆ తర్వాత వచ్చిన సినిమాలతో అదెంతా నిలబెట్టుకోలేకపోయాడు. ఆదికేశవ చిత్రం పెద్దగా ఆడకపోవడంతో దాదాపు రూ.27 కోట్ల నష్టం మిగిలిందని సమాచారం. ఇలా గత రెండు సంవత్సరాల్లో మెగా ఫ్యామిలీ నుండి వచ్చిన ఎనిమిది సినిమాలు డిజాస్టర్‌గా నిలిచి, కలిపి రూ.400 కోట్ల వరకు నష్టాలు తీసుకొచ్చాయని అంటున్నారు. ప్రస్తుతం మెగా అభిమానులంతా మరికొద్ది రోజులలో విడుదల కానున్న ఓజీ, విశ్వంభర, లాంటిసినిమాలపైచాలాహోప్స్ పెట్టుకున్నారు.

# అర్జున్ చక్రవర్తి విన్యాసాలు




విజయ రామరాజు టైటిల్‌రోల్ చేసిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకుడు. శ్రీని గుబ్బల నిర్మాత. విడుదలకు ముందే 46 అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఆదివారం 'అర్జున్ చక్రవర్తి' యాంథమ్‌ని మేకర్స్ విడుదల చేశారు. విక్రాంత్ రుద్రా రాసిన ఈ పాటను విఘ్నేష్ భాస్కరన్ స్వరపరిచారు. దీపక్ బ్లూ, బృథ్వీవ్ సత్యకుమార్, విఘ్నేష్ పాయ్ కలిసి ఆలపించారు. విజయరామరాజు ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవుతున్న విజువల్స్, వండర్‌ఫుల్ లొకేషన్స్ ఈ పాటలో చూడొచ్చు. హర్షరోషన్, అజయ్, అజయ్‌ఘోష్, దయానంద్‌రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జగదీష్ చీకాటి.

# రాజాసాబ్ కోసం నిధి ప్రార్థన



సినీప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో ప్రభాస్ 'ది రాజాసాబ్' ముందు వరుసలో ఉంటుంది. మారుతి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా అద్భుతం త్వరలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్న విషయం తెలిసిందే. నిధి అగర్వాల్ పుట్టిన రోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాలోని ఆమె పాత్రకు చెందిన స్పెషల్ పోస్టర్‌ని మేకర్స్ ఆదివారం విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో దేవుణ్ని ప్రార్థిస్తున్న నిధి అగర్వాల్‌ని చూడొచ్చు. కొద్ది రోజులక్రితం విడుదల చేసిన 'ది రాజాసాబ్' టీజర్‌లోనూ నిధి అగర్వాల్ సందడి చేశారు. ఈ సినిమాలో నిధి అగర్వాల్ అందంతోపాటు అభినయంతో కూడా ఆకట్టుకుంటుందని మేకర్స్ చెబుతున్నారు. సంజయ్‌దత్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కార్తీక్ పళని, సంగీతం: తమన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: టీజీ కృతిప్రసాద్, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల.

## బిగ్ బాస్ అగ్ని పరీక్ష ప్రోమోతో మరింత పెరిగిన అంచనాలు.




పాశ్చాత్య దేశాల్లో బిగ్ బ్రదర్‌గా ప్రారంభమైన రియాలిటీ షో, భారత్‌లో బిగ్ బాస్‌గా మారి దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనేక భాషల్లో ఈ షోకి దాదాపు పర్మినెంట్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. తెలుగు వర్షన్‌కు కూడా అదే స్థాయిలో ఆదరణ లభించడంతో, సెప్టెంబర్ 5 నుంచి బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 మొదలవుతోంది. హోస్ట్‌గా నాగార్జున మరోసారి మాస్ ఎంట్రీ ఇవ్వనున్నారు. అయితే ఇప్పటి వరకూ సెలబ్రిటీలే హౌస్‌లోకి అడుగుపెట్టేవారు. కానీ గత కొన్ని సీజన్లుగా సామాన్యులకు కూడా అవకాశం ఇస్తూ, టీఆర్పీ రేటింగ్స్‌ను పెంచేందుకు నిర్వాహకులు కొత్త స్ట్రాటజీకి తెర తీశారు. ఈసారి ఏకంగా ఐదుగురు సామాన్యులు హౌస్‌లోకి వెళ్లేందుకు ఎంపిక కానుండటంతో ప్రేక్షకుల ఆసక్తి మరింత పెరిగింది. ఈ క్రమంలో బిగ్ బాస్ అగ్నిపరీక్ష పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నారు. ఆగస్టు 22 నుంచి ప్రసారం కానున్న ఈ ప్రీ-షోలో 40 మంది సామాన్యులు పాల్గొనబోతున్నారు. ఇప్పటికే 100లకు పైగా అప్లికేషన్లు వచ్చాయి. వాటిలో నేరుగా, ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు, వీడియో కాల్స్ ఆధారంగా 40 మందిని ఎంపిక చేశారు. ఈ అగ్నిపరీక్షలో టాస్కుల ద్వారా వారు తమ టాలెంట్‌ను ప్రూవ్ చేయాల్సి ఉంటుంది. చివరికి 15 మందిని షార్ట్‌లిస్ట్ చేసి, ఆపై మరోసారి స్క్రీనింగ్ చేసి చివరికి 5 మందిని హౌస్‌లోకి పంపించనున్నారు. ఈ కార్యక్రమానికి జడ్జెస్‌గా బిగ్ బాస్ మాజీ కంటెస్టెంట్లు బిందు మాధవి, నవదీప్ , అభిజిత్ వ్యవహరిస్తుండగా, యాంకర్‌గా శ్రీముఖి కనిపించనున్నారు.

Editor: E.Ramana Printed & Published and Owned by E.Mukteshwari, D.No. 2-8-259, Mukarampura, Karimnagar and Printed at Sri Venkatarama, Printers at D.No. 2-28, Setharampur, Karimngar
Ph: 0878-6500033, E-mail:news.vaarthalu@gmail.com RNI NO. AP Tel/2008/24179